# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 403 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, శుక్రవారం.04.07.2025 పేజీలు :6 వెల : రూ.4


## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి



ARAVINDA AYURVEDA HAIR OIL IS BEST SOLUTION
HAIR PROBLEMS
BEFORE
AFTER
ARAVINDA
AYURVEDA
HAIR OIL
- DANDRUFF - HAIR FALL - ITCHY SCALP
- MIGRAINE FREE - THINNING HAIR - SPLIT ENDS
REDUCTION HAIR FALL AND DANDRUFF WITHIN 10 TO 20 DAYS OF USE.
TELANGANA & ANDHRA PRADESH
CONTACT : 8886084055


## అంగన్వాడీ హెల్పర్లకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్.





**హైదరాబాద్ నివాస్ న్యూస్ జులై 3**

అంగన్వాడీ టీచర్లుగా ప్రమోషన్ పొందే హెల్పర్ల గరిష్ట వయసును 45 నుంచి 50 సంవత్సరాలకు పెంచాలని నిర్ణయం తాజా నిర్ణయం వల్ల 45 ఏళ్లు దాటిన హెల్పర్లకు ప్రయోజనం 45 నుంచి 50 ఏండ్ల మధ్యలో 4322 మంది అంగన్వాడీ హెల్పర్లు వీరందరికీ అంగన్వాడీ టీచర్లుగా ప్రమోషన్ దక్కే అవకాశం త్వరలో అధికారిక ఉత్తర్వులు


## నేను ఫైర్ బ్రాండ్ రామచందర్ రావు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జులై 3**

సిద్ధాంతాల మీద పోరాటం చేసే సత్తా తనకు ఉందని, తానో ఫైర్ బ్రాండ్ అని రాష్ట్ర బి జె పి కొత్త అధ్యక్షుడు రామచందర్ అన్నారు. ఇన్నోసెంట్ అని తనపై జరుగుతున్న ప్రచారంపై స్పందించారు. తన కంటే ఫైర్ బ్రాండ్ ఎవరూ లేరన్నారు. చొక్కాగుండీలు విప్పి బూతులు మాట్లాడితేనే అగ్రెసివ్ లీడర్ కాదని పేర్కొన్నారు. రాష్ట్ర అధ్యక్ష పదవి అనేది కిరీటం కాదని, బాధ్యత అని తెలిపారు. బిజెపిని అధికారంలోకి తీసుకురావడమే తన లక్ష్యమన్నారు.

## కొణిజేటి రోశయ్యకు అరుదైన గౌరవం



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

...

(with a request to inform the HoD's under their administrative control)
All the District Collectors in Telangana State.
The Prl. Secretary to Govt., YAT&C Department, Telangana Secretariat
The Commissioner, I & PR, Telangana State, Hyderabad
Sri Konijeti Rosaiah Memorial Trust,
H.No.7-1-215/1/4, Ameerpet, Telangana, Hyderabad 500 016.
Copy to:
The Director General of Police, Telangana, Hyderabad.
The Secretary to Governor, Raj Bhavan, Hyderabad.
The Prl. Secretary to Hon'ble CM, Telangana, Hyderabad.
The P.S. to All Hon'ble Ministers, Telangana State.
The P.S. to C.S/P.S to Secretary to Govt.(Poll.) /P.S to Joint Secretary to Govt. (Proto.)
SF/SC.

//FORWARDED BY :: ORDER//

SECTION OFFICER

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 3**

తెలంగాణలో ఇకపై ఏటా అధికారికంగా జూలై 4న స్వర్గీయ కొణిజేటి రోశయ్య జయంతి నిర్వహించాలని నిర్ణయిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం ఈ బాధ్యతను తెలంగాణ పర్యాటక సాంస్కృతిక శాఖకు అప్పగించిన ప్రభుత్వం అన్ని జిల్లా కేంద్రాల్లో కలెక్టర్లు పాల్గొని రోశయ్య జయంతి నిర్వహించాలని ఆదేశాలు జారీ కాగా, కాంగ్రెస్ ప్రభుత్వంలో 16 సార్లు ఆర్థిక శాఖ మంత్రి హోదాలో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత రోశయ్యదే.

## ప్రమాద బీమా పాలసీపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 3**

సుప్రీంకోర్టు ప్రమాద బీమా క్లెయిమ్లపై కీలక తీర్పు ఇచ్చింది. నిర్లక్ష్యంతో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో బీమా క్లెయిమ్లకు హక్కు లేదని స్పష్టమైంది. కోర్టు మృతుడి బీమా ఉన్నా, అతని "రాష్ డ్రైవింగ్" కారణంగా ప్రమాదం జరిగితే బీమా కంపెనీకి పరిహారం చెల్లించాల్సిన బాధ్యత లేదని వెల్లడించింది.

## ఘనా దేశంలో ప్రధాని మోదీ పర్యటన



**ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 3**

ఘనా అధ్యక్షుడు జాన్ మహామాతో మోదీ సమావేశం ప్రధాని మోదీకి ఘనా దేశం అత్యున్నత పురస్కారం మోదీకి ఆఫీసర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది స్టార్ అవార్డు ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని మోదీకి అందజేసిన మహామా భారత్, ఘనా దేశాల మధ్య పలు కీలక ఒప్పందాలు

## సంక్షేమ వసతి గృహాల పోస్టర్స్ ఆవిష్కరించిన ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి రాహుల్,

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

తెలంగాణ సోషల్ స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సంక్షేమ వసతి గృహాలను విద్యార్థి , విద్యార్థినిలు తప్పకుండా ఉపయోగించుకొని భవిష్యత్ తరాలకు వారు సంక్షేమ హాస్టల్లో మంచి వసతులతో ప్రభుత్వం సన్నబియ్యం అన్ని విధాలుగా ప్రభుత్వం విద్యార్థి విద్యార్థులకు ప్రయోజనాలు కల్పిస్తుంది కాబట్టి రాష్ట్రంలో తెలంగాణ సోషలి స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్ని జిల్లా కేంద్రాల్లో విద్యార్థుల కు అవేర్నెస్సై ప్రతి సంవత్సరం విద్యార్థులను సంక్షేమ వసతి గృహాల్లో చేర్పించడమే లక్ష్యంగా కరపత్రాలను పోస్టర్లను ఆవిష్కరిస్తూ విద్యార్థులను మేల్కొల్పుతున్న తెలంగాణ సోషలి స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామల సత్యం భద్రాద్రి కొత్తగూడెం



జిల్లా అధికార ప్రతినిధి బయ్యానా వీరబాబు ఈరోజు స్థానిక భద్రాచలంలోని ఐటిడిఏ కార్యాలయంలో ఐటీడీఏ పీవో రాహుల్ పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది కాబట్టి ప్రతి ఒక్క విద్యార్థి ,విద్యార్థిని అట్టడుగు బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఈ వసతి గృహాలను ఉపయోగించుకొని ఉన్నత విద్యను అభ్యసించాలని వారు కోరినారు

## మా కూతురు అనుకునేది నాకు తెలియదు

హైదరాబాద్ నివాస్ న్యూస్ జులై 3 పరకాల ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్నట్లు సోషల్ మీడియా అకౌంట్లో అప్డేట్ చేసుకున్న కొండా సుస్మితా వ్యవహారంపై స్పందించిన కొండా దంపతులు ఎవరి ఆలోచనలు వాళ్లకు ఉంటాయి.. ఒక్కొక్కరి ఆలోచన ఒక్కోలా ఉంటుంది మా కూతురు తొందర పడి అన్నదో.. ఆలోచించి అన్నదో నాకు తెలియదు – కొండా మురళి కొండా మురళీ, సురేఖ దంపతులకు వారసురాలు నా కూతురు తన భవిష్యత్తు ఎలా ప్లాన్ చేసుకోవాలో నిర్ణయించే అవకాశం తనకి ఉంది తన ఆలోచన ను మేము కాదనలేం. పార్టీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో



చూస్తాం కోరిక ఉండటంలో ఎలాంటి తప్పు లేదు – మంత్రి కొండా సురేఖ

## తిరువనంతపురంలో నిస్సహాయంగా F-35B భారత్ వ్యూహాత్మక ఆధిపత్యం, ప్రపంచానికి ఒక పాఠం?

తిరువంతనపురం/హైదరాబాద్ నివాస్ న్యూస్ జులై 3

తిరువనంతపురం అంతర్జాతీయ విమానాశ్రయం... గత 18 రోజులుగా ఇది ఒక అంతుచిక్కని దృశ్యానికి వేదికైంది. అమెరికాకు చెందిన అత్యంత అధునాతన ఐదవ తరం యుద్ధ విమానం F-35B నిస్సహాయంగా అక్కడే నిలిచి ఉంది. లాక్‌హీడ్ మార్టిన్ నిర్మించిన ఈ ?1000 కోట్ల విమానం, ఏ రాడార్‌కూ చిక్కదని ప్రచారం చేయబడినప్పటికీ, ఇప్పుడు మన దేశ గడ్డపై ఎందుకు ఉండిపోయింది? కథ మొదలైందిలా: అరేబియా సముద్రంలో అత్యవసర ల్యాండింగ్ గత నెల (జూన్ 13) మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు మొదలైనప్పుడు, అరేబియా సముద్రంలో నాటో, అమెరికా బలగాలు అప్రమత్తమయ్యాయి. జూన్ 14 సాయంత్రం, గోవా తీరానికి 100 నాటికల్ మైళ్ల దూరంలో, యూకేకు చెందిన హెచ్‌ఎంఎస్ ప్రిన్స్ ఆఫ్ వేల్స్ ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ సైనిక విన్యాసాలు నిర్వహిస్తోంది. ఈ క్యారియర్ నుండి సింగపూర్‌కు వెళ్తున్న ఒక F-35B విమానం, ప్రతికూల వాతావరణం, ఇంధన కొరత కారణంగా తిరువనంతపురం వైపు మళ్లింది. పైలట్ అత్యవసర సిగ్నల్ పంపగా, భారత వైమానిక దళం తక్షణమే స్పందించి, విమానాన్ని సురక్షితంగా ల్యాండ్ చేయించింది. ఇది అందరికీ తెలిసిన కథే! కానీ దీని వెనుక ఉన్న వ్యూహాత్మక రహస్యం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. భారత్ రాడార్‌ల అద్భుతం: F-35B "లాక్" వెనుక కథ భారతీయ రాడార్ సిస్టమ్స్ F-35B ని "లాక్" చేశాయా? అనే ప్రశ్నకు సమాధానం పాక్షికంగా అవును. మన రాడార్‌లు F-35B ని గుర్తించి లాక్ చేయగానే, దాని సాఫ్ట్‌వేర్ ఆటోమేటిక్‌గా లాక్ అయిపోయింది. భారత్ వద్ద అశ్విని, స్వాతి, ఆరుద్ర, సూర్య వంటి అధునాతన రాడార్ సిస్టమ్స్‌తో కూడిన ఇంటిగ్రేటెడ్ రాడార్ డిటెక్షన్ సిస్టమ్ ఉంది. వీటిలో సూర్య రాడార్ స్టీల్త్ ఫైటర్ జెట్‌లను కూడా ట్రాక్ చేయగలదు. ఈ F-35B ని భారత రాడార్, యాంటీ–మిసైల్ డిఫెన్స్ సిస్టమ్ సామర్థ్యాలను పరీక్షించడానికి పంపి ఉంటారని విశ్లేషకులు భావిస్తున్నారు. మన రాడార్‌లు F-35B ని "లాక్" చేశాయంటే, అది భారత గగనతలంలోకి ప్రవేశించిన వెంటనే దాన్ని గుర్తించాయని అర్థం. మన రాడార్ లాక్ చేయగానే, పైలట్‌కు "మీరు లాక్ అయ్యారు" అనే సందేశం అందింది. ఇది గ్రహించిన పైలట్, అత్యవసర కాల్ చేసి, అది ఒక స్నేహపూర్వక విమానం అని సంకేతం ఇచ్చి, సురక్షితంగా ల్యాండ్ అయ్యాడు. ఈ విమానం నాటోలో సభ్యత్వం లేని దేశంలో (భారత్) ల్యాండ్ అయింది కాబట్టి, దానిలో ఉన్న సాఫ్ట్‌వేర్ ఆటోమేటిక్‌గా లాక్ అయి ఉంటుంది. దీనిని అన్‌లాక్ చేయడానికి లాక్‌హీడ్ మార్టిన్ టెక్నీషియన్లే రావాలి. గూఢచర్యం, సాంకేతిక రక్షణ: బయట ఉంచడం ఎందుకు? ఈ F-35B ని భారత్‌పై గూఢచర్యం



కోసమే పంపారా? ఎందుకు దీనిని గ్యారేజీలోకి తరలించడం లేదు? అవును, ఇది గూఢచర్యం కోసమే పంపబడిందని గట్టిగా అనుమానిస్తున్నారు. ఈ విమానాన్ని గ్యారేజీలోకి తరలించడానికి యూకే ప్రభుత్వం అనుమతించడం లేదు, అది అక్కడే బహిరంగంగా ఉండాలని ఆదేశిస్తున్నారు. తమ టెక్నాలజీ దొంగిలించబడకూడదనే ఉద్దేశ్యంతోనే, F-35B లోని ప్రత్యేక స్టీల్త్ ఫీచర్స్, అత్యంత అధునాతన సాంకేతికతను కాపాడటానికి ఎవరినీ దానిని ముట్టుకోవడానికి అనుమతించడం లేదు. ఈ విమానాల్లో ఒక "కిల్ స్విచ్" ఫీచర్ ఉంటుంది, నాన్–నాటో దేశంలో ల్యాండ్ అయితే సాఫ్ట్‌వేర్ ఆటోమేటిక్‌గా లాక్ అయిపోతుంది. రిపేర్ ఆలస్యం: అమెరికాపై నమ్మకం ఎంతవరకు? దీనిని రిపేర్ చేయడానికి ఎందుకు ఇన్ని రోజులు పడుతోంది? మన రాడార్‌లు దాని సాఫ్ట్‌వేర్‌లో మాల్‌ఫంక్షన్‌లను సృష్టించి ఉండవచ్చు. పైలట్ కూడా దీనిని అన్‌లాక్ చేయలేకపోతున్నాడు. F-35B లో ఆటోమేటిక్ లాజిస్టిక్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (ALIS) అనే సాఫ్ట్‌వేర్ ఉంటుంది, దీనిని అమెరికాలో కూర్చున్న వారే కేంద్రీకృతంగా నియంత్రిస్తారు. ఈ సాఫ్ట్‌వేర్ డేటాను అమెరికా ఎవరికీ షేర్ చేయదు, మీరు విమానాన్ని కొన్నా కూడా! F-35B లోని కిల్ స్విచ్ కారణంగా, విమానం నాన్–నాటో దేశంలో పడినప్పుడు, సాఫ్ట్‌వేర్ లాక్ అయిపోతుంది. తిరువనంతపురంలో ఉన్నది కేవలం ఒక విమానం కాదు, అది లక్షల కోట్ల సాంకేతికతకు నిలయం! ఒక కనువిప్పు: F-35B భవిష్యత్తు, భారత్ దారి ఈ సంఘటన ప్రపంచ దేశాలకు ఒక ముఖ్యమైన పాఠం నేర్పింది: F-35B వంటి అత్యంత అధునాతన స్టీల్త్ ఫీచర్ ఉన్న విమానాన్ని కూడా భారత్ యొక్క స్వదేశీ రాడార్ సిస్టమ్స్ ఇంటర్‌సెప్ట్ చేసి, లాక్ చేయగలిగాయి. ఇది భారత్ యొక్క అధునాతన సామర్థ్యాలను నిరూపించింది. అంతేకాదు, ఒకవేళ భారత్ రేపు అమెరికా నుండి F-35B యుద్ధ విమానాలను కొనుగోలు చేసినా, అమెరికా నుండి పూర్తి స్థాయి సహకారం లభించదని ఈ సంఘటన స్పష్టం చేసింది. అమెరికా సోర్స్ కోడ్‌ను గానీ, సాంకేతికతను గానీ షేర్ చేయదు. అత్యవసర పరిస్థితుల్లో, అమెరికా ఈ విమానాలను వర్చువల్‌గా (మిగతా 4 లో)

# జనసేనపార్టీ బలోపేత దిశగా ముందుకు వెళ్తున్న జనసైనికులు

## జనసేన పార్టీ.డాక్టర్ మణికంఠ గౌడ్




నివాస్. న్యూస్.ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం లో జనసేన పార్టీ విస్తృత స్థాయి సమావేశం లో మక్తల్ నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ కలాల్ మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్ గురించి అదే విధంగా గ్రామ గ్రామాన పార్టీ బలోపేతం గురించి తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ ఆదేశాల మేరకు సమావేశాన్ని నిర్వహించడం జరిగింది రాబోయే కాలంలో మక్తల్ నియోజకవర్గంలో జనసేన పార్టీ జెండా ఎగిరే విధంగా పార్టీని విజయతీరాలకు చేర్చాలని ఒక యుద్ధ ప్రతిపాదికన కష్టపడిన కష్టపడుతున్నటువంటి ప్రతి కార్యకర్తకు వెన్నుదన్నుగా పార్టీ అండగా ఉంటుంది అనే ధైర్యం ఇచ్చుకుంటూ కష్టపడుతున్నటువంటి యువతి యువకులు మహిళలు విద్యావంతులు రాజకీయాల్లోకి రావాలి,అది జనసేన పార్టీ ఒక్కటే కాదు మీకు సిద్ధాంతాలు నచ్చిన ఏ రాజకీయ పార్టీ అయినా ఏ రాజకీయ వేదికను అయినా ఎన్నుకుని అందు లో చేరి రాష్ట్ర మరియు దేశ నిర్మాణం లో పాలుపంచుకోవాలి అవినీతి లేని రాజకీయాలు జీరో బడ్జెట్ రాజకీయాలు సమాజానికి ఉపయోగ పడే రాజకీయాలు విద్యా వైద్యం సామాన్యుడికి కూడా అందేలా పారదర్శకత గల రాజకీయం మరియు జవాబుదారీతనం గల రాజకీయాలు చేయాలని ఆయన అన్నాడు మరియు సామాన్యుడు కూడా ఒక నాయకుడుగా ఎదిగి సమాజం కోసం పాటు పడే పార్టీ మా జనసేన పార్టీ యువత మంచిగా ఎదగడానికి జనసేన పార్టీ ఒక మంచి రాజకీయ వేదిక అని ఆయన పిలుపునిచ్చారు మంచి ఆలోచనలు సామాజిక స్పృహ దేశం కోసం సేవ చేయాలనే ఆలోచన మా అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు ఆయన ఆలోచనలు నచ్చే ఏ వ్యక్తి అయిన జనసేన పార్టీ లో కి చేరి స్థానిక ఎన్నికలలో పోటీ చేయడానికి ఇది చక్కటి అవకాశం అని ఆయన పిలుపునిచ్చారు ఇట్టి సమావేశానికి హాజరు అయిన ప్రతి జనసేన కార్యకర్తకి ముఖ్యమైన నాయకులకు డాక్టర్ మణికంఠ గౌడ్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ సీనియర్ నాయకులు గౌడి బాల్ రెడ్డి కలల్ రామన్ గౌడ్ టేకులపల్లి భీమేష్ అంజప్ప కుమ్మరి పరుశరామ్ యాదగిరి వెంకట్ రెడ్డి మరియు జనసైనికులు పాల్గొన్నారు

# ప్రభుత్వ విద్యను పరిరక్షించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమగ్రమైన విద్యా విధానాన్ని ప్రకటించాలి

## ప్రతినిధి నారాయణపేట జిల్లా.తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్కు పి యు ఏ ఐ ఎస్ ఎఫ్ పూర్వ విద్యార్థి నేత వినతి




తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ ఆధ్వర్యంలో పాలమూరు యూనివర్సిటీలో జరిగిన లిప్రభుత్వ విద్యారంగం బలోపేతం – ప్రజాభిప్రాయ సేకరణ చర్చా గోష్టి కార్యక్రమంలో.పాల్గొనీ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యను పరిరక్షించాలని ప్రాథమిక విద్యా బలోపేతం కోసం ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలు నేడు గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులపై ఆంగ్ల మాధ్యమ ప్రభావం దాని పర్యవసనాలు మరియు ప్రభుత్వ విద్యారంగంపై కార్పోరేట్ విద్యా వ్యవస్థ ప్రభావం బాలికల విద్యను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం తీసుకునే చర్యలు, ఉన్నత విద్యలో నూతన సంస్కరణలు యూనివర్సిటీలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడడం జరిగింది. అనంతరం తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యులకు 5 పేజీలలో పొందుపరిచిన సమగ్రమైన ముఖ్యమైన అంశాలను అభిప్రాయాలను సూచనలను విద్యాకమిషన్ చైర్ పర్సన్ అకునూరి మురళి ఐఏఎస్ కి యూనివర్సిటీ పూర్వ విద్యార్థి నేతగా ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులతో కలసి అందించడం జరిగింది. అభినందనలతో. బీసమొల్ల నాగరాజు పి యు ఏ ఐ ఎస్ ఎఫ్.మాజీ విద్యార్థి నేత రాంపూర్ గ్రామం నర్వ మండలం నారాయణపేట జిల్లా

# తెలంగాణలో ఘోర రోడ్డు ప్రమాదాలుముగ్గురు మృతి




**సంగారెడ్డి నివాస్ న్యూస్ జులై 3**

సంగారెడ్డికంది మండలం చేర్యాల గేటు వద్ద బధవారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో లారీని కారు ఢీ కొనడంతో ఫిల్మ్‌నగర్ ఎస్ఐ రాజేశ్వర్ మృతిచెందారు. ఎస్ఐని ఆస్పత్రికి తరలిస్తుండగానే మృతి చెందారు. బల్కంపేట ఎల్లమ్మ ఆలయం వద్ద బందోబస్తు నిర్వహించి తిరిగి వస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ఎస్ఐ రాజేశ్వర్ సంగారెడ్డిలోని చాణక్యపురి కాలనీలో నివాసం ఉంటున్నారు. ఎస్ఐ మృతిచెందడంతో ఆ కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

**నిజామాబాద్ జిల్లాలో ఇద్దరు మృతి**

నిజామాబాద్ జిల్లాలోని పెద్ద కొడప్‌గల్ మండలం జగన్నాథ్‌పల్లి శివారులో 161వ జాతీయ రహదారిపై ఆగి ఉన్న కంటెయినర్‌ను ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. దీంతో బైక్‌పై వెళ్తున్న ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. ఈ ప్రమాదంలో గాయపడ్డ మరొకరిని చికిత్స నిమిత్తం బాన్సువాడ ఆస్పత్రికి తరలించారు. మృతులు జుక్కల్ మండలం మహమ్మదాబాద్‌కు చెందిన పోనుగంటి వెంకట్ (21), మంగలి గణేష్(19)గా గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు..

# 13 నియోజకవర్గంలోని ప్రాథమిక గ్రంధాల అనుసంధానం ఆస్కరించిన ఏపీ సీఎం








**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 3**

కుప్పం ఏరియా ఆసుపత్రిలోని డిజిటల్ సర్వే సెంటర్ నియోజకవర్గంలోని 13 ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో అనుసంధానాన్ని పురస్కరించారు సీఎం చంద్రబాబు నాయుడు కేహెచ్ ధోని మెడికల్ ఆఫీసర్లతో వర్చువల్ విధానంలో సీఎం మాట్లాడారు ఆ తదుపరి దశలో రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని విస్తరిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు

# స్థానిక ఎన్నికలపై ఖర్గేకు కవిత సంచలన లేఖ !



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జులై 3**

రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు లేకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి వీల్లేదని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. ప్రధాని వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళ్తామన్న సీఎం ఇంకా స్పందించలేదని, బీజేపీపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు ఖర్గేకు లేఖ రాస్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ సహకరిస్తోందన్నారు.

# పతంజలికి షాక్ ఇచ్చిన ఢిల్లీ హైకోర్టు




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 3**

బాబా రామ్వ్ పతంజలి ఆయుర్వేద్ కంపెనీకి ఢిల్లీ హైకోర్టు షాకిచ్చింది. డాబర్ చ్యవన్రాష్ను లక్ష్యంగా చేసుకుని తప్పుదోవ పట్టించే ప్రకటనలను తక్షణమే నిలిపివేయాలని ఆదేశించింది. డాబర్ దాఖలు చేసిన పిటిషన్ ను విచారించిన కోర్టు, పతంజలి ప్రకటనలు నిరాధారమైనవని పేర్కొంది. డాబర్ రూ. 2 కోట్లు పరిహారం కోరింది.

# తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆలయం వద్ద అగ్నిప్రమాదం.



**తిరుమలతిరుపతి జిల్లా నివాస్ న్యూస్ జూలై 3**

ఆలయం ముందు ఉన్న చలువ పందిళ్లకు నిప్పు, రెండు దుకాణాలు దగ్ధం మూడు అగ్నిమాపక యంత్రాలతో మంటలార్పిన సిబ్బంది షార్ట్ సర్క్యూట్ వల్లే మంటలు చెలరేగినట్లు ప్రాథమికంగా నిర్ధరణ

# గ్రేటర్ మున్సిపాలిటీ శానిటరీ ఇన్స్పెక్టర్ గా కోర్ర భారతి ధరమ్ సింగ్ దంపతులకు ఉద్యోగ పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపిన బంధుమిత్రులు....

హనుమకొండ జిల్లా జులై, 03నివాస్ న్యూస్ ప్రతినిధి:– హనుమకొండ జిల్లా గోపాలపురం విలేజ్ లో ఈరోజు ఉద్యోగ విరమణ పొందిన 7వరంగల్ గ్రేటర్ మున్సిపాలిటీ సానిటరీ ఇన్స్పెక్టర్ గా ఉద్యోగ పదవి విరమణ పొందిన భారతి ధరమ్ సింగ్ దంపతులు కు పదవీ విరమణ శుభాకాంక్షలునారాయణ సింగ్ వెంకటేష్ రామ్ లాల్ గులాబ్ సింగ్ రవినాథ్ రాజు నాయక్ మురళి రవి రాజన్న సంతోష్ రాజు నాయక్ తెలుపుతూ ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో నిండు నూరేళ్లు దేవుని ఆశీస్సులతో వర్ధిల్లాలని మనసారా కోరుకుంటూ మరోసారి ఉద్యోగ పదవీ విరమణ పొందిన భారతీ ధరమ్ సింగ్ దంపతులకు హృదయపూర్వక పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపిన మీ లంబాడీ లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు జర్నలిస్టు లావుడియా పల్లవి రాజు నాయక్ రిటైర్డ్ టీచర్ విమల జెట్ మాల్ రెవెన్యూ డిపార్ట్మెంట్ ఆర్ ఐ హేమానాయక్ విజయ రైల్వే డిపార్ట్మెంట్ లత వెంకటేష్ టీచర్ పోరిక సుజాత గులాబ్ సింగ్ సీనియర్ అసిస్టెంట్ పోరిక వనిత రవి నాథ్ చైతన్య డిగ్రీ కాలేజ్ సబ్ రిజిస్టర్ భూక్య మౌనిక మురళి నాయక్ మునావత్ మానస రవి కోర్ర మార్వాన్



బాయ్ రిటైర్డ్ హెడ్మాస్టర్ యమునా 6నారాయణ సింగ్ పోరిక ప్రేమ్ సింగ్ శారద వసంత అఖిల్ డాక్టర్ గౌతమి రామ్ లాల్ అఖిల రాహుల్ సింగ్ పోరిక రేణుక రాజన్న టీచర్ రాధిక రాజు నాయక్ రాణి సంతోష్ సరిత గణపతి మొదలైన వారు పాల్గొని శాలువా బొకేలతో కేక్ కటింగ్ చేయించి భారతి ధరమ్ సింగ్ దంపతులకు ఉద్యోగ పదవీ విరమణ శుభాకాంక్షలు తెలపడం జరిగింది శుభాకాంక్షలు తెలిపిన బంధు మిత్రులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకున్న కుర్ర భారతి ధరమ్ సింగ్ దంపతులు.....

# మొక్కు ను చెల్లించుకున్న మంత్రి అభిమాని హాజరైన మంత్రి సతీమణి





నివాస్ న్యూస్ ప్రతినిధి. నారాయణపేట జిల్లా మక్తల్. నియోజకవర్గం మాగనూరు మండలం. తను అభిమానించే నాయకుడుకి మంత్రి పదవి వస్తే తన ఇష్ట దైవమైన మాగనూర్ శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీనరసింహస్వామికి 101 టెంకాయలను మొక్కుగా చెల్లిస్తానని మంత్రి గారి ప్రియ శిష్యుడు మక్తల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేణు గౌడ్ మొక్కు కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక పాడి పరిశ్రమ అభివృద్ధి మత్స్య క్రీడలు మరియు యువజన శాఖ మంత్రివర్యులు డా వాకిటి శ్రీహరి సతీమణి వాకిటి లలిత మొక్కులో భాగంగా నేడు మక్తల్ నియోజకవర్గం మాగనూరు మండల కేంద్రంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో దేవస్థానం అర్చకులు వాకిటి లలిత ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మాగనూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అనుమతులు లేకుండా ఓభారీ రిసార్ట్ నిర్మాణం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న మున్సిపాలిటీ అధికారులు......





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జులై, 03 నివాస్ న్యూస్ ప్రతినిధి:– కీసర మండలం, దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని యాద్గార్‌పల్లి గ్రామంలో సర్వే నెంబర్ 169లో, గండి చెరువు వద్ద ఎలాంటి అనుమతులు లేకుండా ఓ భారీ రిసార్ట్ నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. నిబంధనలకు




విరుద్ధంగా జరుగుతున్న ఈ నిర్మాణంపై స్థానిక మున్సిపాలిటీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటంపై గ్రామ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ రిసార్ట్‌కు ఎలాంటి అనుమతులు లేవని తెలిసినప్పటికీ మున్సిపాలిటీ అధికారులు చర్యలు తీసుకోకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. "ఓ పేదవాడు తన సొంత స్థలంలో చిన్న నిర్మాణం చేపడితే, వారిని ముప్పుతిప్పలు పెట్టి కూల్చే వరకు వదలని అధికారులు, అనధికారికంగా జరుగుతున్న ఈ రిసార్ట్ నిర్మాణం ఎందుకు కనబడటం లేదు? భారీ ఎత్తున ముడుపులు అందాయా?" అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ, అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్న యజమానులపై, అలాగే వారికి సహకరిస్తున్న అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు దృష్టి సారించి, అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరిస్తున్నారు.....

# నిత్యం మొక్కలు నాటుతున్న కూర బాలకృష్ణ చారిటబుల్ సర్వీసెస్ ఫౌండర్ ప్రెసిడెంట్ కూర.శ్రీధర్

## వాతావరణ సమతుల్యం కోసం మొక్కలు నాటుతున్న శ్రీధర్
## భావి భారత పౌరులకు మంచి వాతావరణం ఇవ్వాలంటే మొక్కలు నాటాలి

**నివాస్ న్యూస్ లక్ష్మీదేవి పల్లి**

నిరంతరం మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా 2009 నుంచి వాతావరణ సముతుల్యం కోసం, పచ్చని వాతావరణం కోసం మొక్కలు నాటుతూ అందరికీ ఆదర్శప్రాయులైన ప్రకృతి ప్రేమికులు కూర బాలకృష్ణ చారిటబుల్ సర్వీసెస్ ఫౌండర్ ప్రెసిడెంట్ లయన్ కూర.శ్రీధర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన సొంత ఖర్చులతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వివిధ ప్రాంతాలలో మొక్కలు ఇప్పటివరకు 15 లక్షల 50 వేల మొక్కలు నాటడం మరియు పంచడం జరిగిందని ప్రకృతి ప్రేమికుడు కూర శ్రీధర్ అన్నారు. వాతావరణ సమతుల్యం మరియు పర్యావరణ పరిరక్షణ కోసం, ఉష్ణోగ్రతలు మార్పులు వస్తున్న నేపథ్యంలో మొక్కలే శరణ్యమని ప్రాణవాయువు అని అంటూ



నాటుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఉష్ణోగ్రతను కనీసం రెండు నుంచి మూడు డిగ్రీ అయినా తగ్గాలని ఈ బహుత్తర కార్యక్రమం చేపట్టడం జరిగింది ఇది నిరంతరం ఇలాగే కొనసాగుతుంది అన్నారు. మొక్కల ప్రేమికుడుని అందరూ ఆదర్శం తీసుకొని మొక్కలు నాటాలని,జిల్లాలోని పలువురు ప్రముఖులు అభినందిస్తున్నారు.

## మంత్రి సీతక్క ఇలాకాలో కాంగ్రెస్ నాయకుల అరాచకాలు





**ములుగు నివాస్ న్యూస్ జులై 3**

ఇందిరమ్మ ఇళ్ల మంజూరు విషయంలో అవకతవకలు జరుగుతున్నాయని ప్రశ్నించిన యువకుడిపై తప్పుడు కేసులు పెట్టి వేధించిన ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ నాయకులు బెదిరింపులకు పాల్పడుతూ తప్పుడు కేసులు పెడుతున్నారని యువకుడు ఆత్మహత్య ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలో ఘటన కాంగ్రెస్ నాయకులు బెదిరింపులకు పాల్పడుతూ.. తప్పుడు కేసులు నమోదు చేసి ఇబ్బందుల గురి చేస్తున్నారని ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న చుక్క రమేష్ (23) అనే యువకుడు నాపై తప్పుడు కేసు పెట్టారు.. మనస్తాపంతో చనిపోతున్నా అని సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్య చల్వాయి గ్రామంలో ఉద్రిక్త వాతావరణం కాంగ్రెస్ నాయకులే మా కొడుకు చావుకి కారణమని ఆరోపిస్తున్న తల్లిదండ్రులు గ్రామానికి సంబంధించిన వాట్సాప్ గ్రూపుల్లో ఇందిరమ్మ ఇండ్లలో జరుగుతున్న అవకతవకలపై రెండు నెలలుగా రమేష్ ప్రశ్నిస్తున్నాడంటున్న గ్రామస్తులు రమేష్ మృతదేహంతో 163 జాతీయ రహదారిపై బంధువుల రాస్తారోకో న్యాయం జరిగే వరకు కదిలేది లేదంటున్న గ్రామస్తులు

## పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు ముహూర్తం ఖరారు



**న్యూ ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ జులై 3**

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. జులై 21 నుంచి ఆగస్టు 21 వరకు పార్లమెంటు వర్షాకాల సమావేశాలు జరగనున్నాయి. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రభుత్వ ప్రతిపాదనకు ఆమోదం తెలిపారు. అలాగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల దృష్ట్యా, ఆగస్టు 13, 14 తేదీల్లో సమావేశాలకు ప్రభుత్వం సెలవు ప్రకటించింది.

## భారతీయుల్ని కిడ్నాప్ చేసిన అలఖైదా ఉగ్రవాదులు!



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జులై 3**

మాలిలో ముగ్గురు భారతీయులను ఉగ్రవాదులు కిడ్నాప్ చేశారు. పశ్చిమ మాలి కాయెస్ ప్రాంతంలోని డైమెండ్ సిమెంటు ఫ్యాక్టరీలో ఈ ఘటన చేటుచేసుకుంది. సాయుధ దుండగులు ఫ్యాక్టరీపై దాడి చేసి అక్కడి కార్మికులను బందీలుగా తీసుకెళ్లారు. జమాత్ నుస్రత్ అల్ ఇస్లాం వాల్ ముస్లిమిన్ (JNIM) ఈ దాడి చేసినట్లు తెలిపింది.

## ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో కి వినతి పత్రం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నివాస్ న్యూస్ జులై 3**

దమ్మపేట మండల పరిధిలో అన్యకాంతమైన ప్రభుత్వ భూములను సర్వే చేసి భూమి లేని నీరు పేదలకు పంచాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ దమ్మపేట మండల అధ్యక్షులు సున్నం శ్రీను ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో కి మెమొరండం ఇవ్వడం జరిగింది,వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా సుమారు 15000 ఎకరాల ప్రభుత్వ భూమి అన్యకాంతం అయి ఉన్నదని, ప్రభుత్వ భూములపై భూ బకాసురులు పాగావేసి ఉన్నారని, ఏజెన్సీ ప్రాంతం 5%ష్ట్ర% షెడ్యూల్ ఏరియా,1/70 యాక్ట్ అమలులో ఉన్న ఏరియాలో... భూ అక్రమాలకు పాల్పడుతూ ప్రభుత్వ భూములను కబ్జా చేసిన కబ్జా రాయుళ్ల పై చర్యలు తీసుకోవాలి, కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను గుర్తించి భూమి లేని నీరు నిరుపేదలకు ఇవ్వాలని, దమ్మపేట మండలం ముష్టిబండ-వడ్లగూడెం గ్రామ పరిధిలో ఉన్న సర్వే నంబర్ 114 భూమిలో సుమారు 2000 ఎకరాలు పైన కబ్జా గురై ఉన్నది,గుట్టలను, కొండలను పిప్పి చేస్తూ వ్యవసాయ భూములుగా మారుస్తున్నారు,అధికారులలో ఎలాంటి స్పందన లేదు,ప్రభుత్వ అధికారులకు ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చినా కూడా స్పందన లేదు, రెవిన్యూ అధికారుల

## ఏడు రాష్ట్రాలకు నూతన అధ్యక్షులను ప్రకటించిన బీజేపీ



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 3**

బీజేపీ ఏడు రాష్ట్రాలకు నూతన అధ్యక్షులను ప్రకటించింది.

ఆంధ్రప్రదేశ్ – పీవీఎన్ మాధవ్
తెలంగాణ – ఎన్. రాంచందర్ రావు
మధ్యప్రదేశ్ – హేమంత్ ఖండేల్వాల్
మహారాష్ట్ర – రవీంద్ర చవాన్
ఉత్తరాఖండ్ – మహేంద్ర భట్
హిమాచల్ ప్రదేశ్ – రాజీవ్ బిందాల్
పుదుచ్చేరి – వీపీ రామలింగం
మిజోరం – బీచువా
అండమాన్ / నికోబార్ దీవులు – అనిల్ తివారీ

## మీనాక్షి నటరాజన్తో కొండా దంపతులు భేటీ



**వరంగల్ జిల్లా నివాస్ న్యూస్ జులై 3**

వరంగల్లో కొండా దంపతులకు పలువురు ఎమ్మెల్యేలకు మధ్య సైలెంట్ వార్ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పార్టీ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్తో ఆ దంపతులు భేటీ అయ్యారు. జిల్లాలో జరుగుతున్న పరిణామాలపై ఆమెతో చర్చించారు. అటు కొండా మురళి ఇటీవల చేసిన వ్యాఖ్యలు వరంగల్ కాంగ్రెస్ నేతల ఆగ్రహానికి దారి తీశాయి. దీంతో ఆయనపై చర్యలు తీసుకోవాలని వ్యతిరేక వర్గం పట్టుబట్టగా టీపీసీసీకి మురళి వివరణ ఇచ్చారు.

## జగిత్యాల జిల్లా పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో పాముకాటు కలకలం





**జగిత్యాల జిల్లా నివాస్ న్యూస్ జులై 3**

8వ తరగతి విద్యార్థి నవనీత్ కాలుకు రెండు కాట్లు ఉండడంతో కోరుట్ల ఆసుపత్రికి తరలింపు కాటేసింది పామా? విషపురుగా స్పష్టత లేకపోవడంతో అయోమయంలో విద్యార్థులు, తల్లిదండ్రులుకాటుకు గురైన విద్యార్థికి ఎలాంటి ప్రమాదం లేదని స్పష్టం చేసిన వైద్యులు గత ఏడాది పాము కాటుతో ఇద్దరు విద్యార్థులు మృతి.. మరో ముగ్గురు విద్యార్థులకు తప్పిన ప్రమాదం జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో పాము కాటు కలకలం సృష్టిస్తుంది. తాజాగా ఓ విద్యార్థి కాలుకు రెండు కాట్లు ఉండడం సర్వత్రా ఆందోళనకు గురిచేస్తుంది. రాత్రి డిన్నర్ సమయంలో హ్యాండ్ వాష్ చేసుకునేందుకు వెళ్ళిన 8వ తరగతి విద్యార్థి నవనీత్ ను విష పురుగు కాటు వేసింది. కాలుకు నుంచి రక్తం కారడంతో వెంటనే టీచర్స్ కు సమాచారం ఇవ్వగా వెంటనే కోరుట్లలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. కాలుకు రెండు కాట్లు ఉ ఒడడంతో పాము కాటు వేసిందా లేక ఏదైనా విషపురుగు కుట్టిందా అనేది స్పష్టత లేదు. ప్రస్తుతం ఆ విద్యార్థి ఆసుపత్రిలో కోలుకుంటున్నాడు. డిన్నర్ సమయంలో హ్యాండ్ వాష్ చేసుకునేందుకు వెళ్లినప్పుడు ఏదో కుట్టినట్లు అనిపించిందని వెంటనే టీచర్స్ సమాచారం ఇచ్చానని విద్యార్థి చెబుతున్నారు. డాక్టర్ మాత్రం ఏమి కాటు వేసిందో స్పష్టత లేదని గతంలో జరిగిన ఘటనలు దృష్టిలో పెట్టుకొని స్నేక్ బైట్ గా అనుమానిస్తూ చికిత్స అందిస్తున్నామని తెలిపారు. గత ఏడాది పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో పాము కాటుతో ఇద్దరు విద్యార్థులు మృతి చెందగా మరో ముగ్గురు విద్యార్థులు అస్వస్థతకు గురై కోలుకున్నారు.తాజాఘటనతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

## ఒక పక్క భర్త.. మరోపక్క ప్రేమపేరుతో తరచూ ఫోన్ చేస్తున్న ఓ యువకుడి వేధింపులు తాళలేక ఓ వివాహిత ఆత్మహత్యకు పాల్పడింది

**మహబూబాద్ జిల్లా నివాస్ న్యూస్ జూలై 3**



ఈ ఘటన బుధవారం మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం ముల్కనూరులో చోటుచేసుకుంది పోలీసుల కథనం ప్రకారం. గ్రామానికి చెందిన చెందిన ఏదుల సతీశ్కుమార్తో ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామానికి చెందిన శైలజ(24)కు 8 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది వీరి కాపురం 5 సంవత్సరాలు సజావుగానే సాగిందిఈ దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ క్రమంలో లి3 సంవత్సరాల నుంచి పిండిప్రోలు గ్రామానికి చెందిన యువకుడు కంపటి శ్రీరామ్తరచూ శైలజకు ఫోన్ చేసి ప్రేమపేరుతో వేధిస్తున్నాడు నేను నిన్ను ప్రేమిస్తున్నా.. మనమిద్దరం కలిసి ఉందాం.. పిల్లలు, భర్తను వదిలిపెట్టి రా అని వేధిస్తున్నాడు. ఈ విషయం భర్త సతీశ్కుమార్కు రెండు సంవత్సరాల క్రితం తెలిసింది. దీంతో ఇద్దరి మధ్య వివాహేతర సంబంధం ఎన్నాళ్ల నుంచి కొనసాగుతుందని ప్రశ్నిస్తూ.. నువ్వు ఎందుకు బతుకుతున్నావు, చావరాదు అని తరచూ శారీరకంగా, మానసికంగా వేధింపులకు గురిచేసేవాడు. దీంతో లిభర్త సతీశ్కుమార్, యువకుడు శ్రీరామ్ వేధింపులు తాళ లేక శైలజ ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఎలుకల మందు తాగింది. గమనించిన భర్త సతీశ్కుమార్ హుటాహుటిన మహబూబాబాద్లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స చేయిస్తుండగా శైలజ మృతిచెందింది. ఈ ఘటనపై మృతురాలి తల్లి కవిత ఫిర్యాదు మేరకు భర్త సతీశ్కుమార్, యువకుడు శ్రీరామ్పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎస్కె. రియాజ్పాషా తెలిపారు.

## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మార్కాపురం పర్యటనకు సిద్ధం లిజనసేన రాష్ట నేత బాలినేని శ్రీనివాసరెడ్డి హాజరు

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జులై 3**



ఉప ముఖ్యమంత్రి మరియు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ రేపు ప్రకాశం జిల్లా మార్కాపురం ప్రాంతంలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో ఆయనకు తోడుగా జనసేన రాష్ట్ర నాయకులు బాలినేని శ్రీనివాసరెడ్డి హాజరవుతున్నారు.

ఉదయం 10:45 గంటలకు గన్నవరం విమానాశ్రయం నుండి హెలికాప్టర్ ద్వారా బయలుదేరిన పవన్ కళ్యాణ్ , మార్కాపురం పట్టణంలోని శ్రీ పోలేరమ్మ తల్లి ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. అక్కడినుంచి రోడ్ మార్గంలో సాయి బాలాజీ స్కూల్ ఎదురుగా ఏర్పాటు చేసిన సభా ప్రాంగణానికి చేరుకుంటారు.

ఉదయం 11:15 గంటల నుండి 11:25 గంటల వరకు ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతానికి త్రాగునీటి సరఫరా కోసం జల్ జీవన్ మిషన్ ద్వారా మంజూరైన రూ.1290 కోట్ల ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ పాల్గొంటారు.

అనంతరం మధ్యాహ్నం 11:25 నుంచి 12:45 గంటల వరకు బహిరంగ సభలో ప్రసంగించి, ప్రజలను ఉద్దేశించి ముఖ్య ప్రసంగం చేయనున్నారు.

సభ అనంతరం మధ్యాహ్నం 01:30 గంటలకు సభా ప్రాంగణం నుండి తిరిగి హెలిప్యాడ్ వద్దకు చేరుకుని, మధ్యాహ్నం 01:40 గంటలకు హెలికాప్టర్ ద్వారా గన్నవరం విమానాశ్రయానికి బయలుదేరనున్నారు.

ఈ పర్యటనలో పలు అభివృద్ధి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు పవన్ కళ్యాణ్ చర్యలు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమాల్లో బాలినేని శ్రీనివాసరెడ్డి కూడా పాల్గొంటారు.

-ఎం ఎన్ రెడ్డి ,మార్కాపురంలిఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మార్కాపురం పర్యటనకు సిద్ధం లిజనసేన రాష్ట్ర నేత బాలినేని శ్రీనివాసరెడ్డి హాజరు

................................

ఉప ముఖ్యమంత్రి మరియు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గారు రేపు ప్రకాశం జిల్లా మార్కాపురం ప్రాంతంలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో ఆయనకు తోడుగా జనసేన రాష్ట్ర నాయకులు బాలినేని శ్రీనివాసరెడ్డి గారు హాజరవుతున్నారు.

ఉదయం 10:45 గంటలకు గన్నవరం విమానాశ్రయం నుండి హెలికాప్టర్ ద్వారా బయలుదేరిన పవన్ కళ్యాణ్ గారు, మార్కాపురం పట్టణంలోని శ్రీ పోలేరమ్మ తల్లి ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. అక్కడినుంచి రోడ్ మార్గంలో సాయి బాలాజీ స్కూల్ ఎదురుగా ఏర్పాటు చేసిన సభా ప్రాంగణానికి చేరుకుంటారు.

ఉదయం 11:15 గంటల నుండి 11:25 గంటల వరకు ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతానికి త్రాగునీటి సరఫరా కోసం జల్ జీవన్ మిషన్ ద్వారా మంజూరైన రూ.1290 కోట్ల ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ పాల్గొంటారు.

అనంతరం మధ్యాహ్నం 11:25 నుంచి 12:45 గంటల వరకు బహిరంగ సభలో ప్రసంగించి, ప్రజలను ఉద్దేశించి ముఖ్య ప్రసంగం చేయనున్నారు.

సభ అనంతరం మధ్యాహ్నం 01:30 గంటలకు సభా ప్రాంగణం నుండి తిరిగి హెలిప్యాడ్ వద్దకు చేరుకుని, మధ్యాహ్నం 01:40 గంటలకు హెలికాప్టర్ ద్వారా గన్నవరం విమానాశ్రయానికి బయలుదేరనున్నారు. ఈ పర్యటనలో పలు అభివృద్ధి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు పవన్ కళ్యాణ్ చర్యలు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమాల్లో బాలినేని శ్రీనివాసరెడ్డి కూడా పాల్గొంటారు. ఎం ఎన్ రెడ్డి మాజీ డి ఆర్ యు సి సి మెంబర్ మార్కాపురం

## 48 గంటల్లో మధ్యంతర వాణిజ్య ఒప్పందం?

వాషింగ్టన్ : భారత్, అమెరికా మధ్య జరుగుతున్న వాణిజ్య చర్చలు తుది దశకు చేరుకున్నాయి. 48 గంటల్లో 'మధ్యంతర' ఒప్పందం కుదరవచ్చునని సంబంధిత అధికారులు తెలిపారు. వ్యవసాయం, డెయిరీ రంగాలలోకి అమెరికా ఉత్పత్తులను పూర్తి స్థాయిలో అనుమతించే విషయంపై భారత్లో ప్రజల నుండి తీవ్ర అభ్యంతరం వ్యక్తమవుతోంది. ప్రతీకార సుంకాల విధింపునకు ఇచ్చిన 90 రోజుల విరామ సమయం ఈ నెల 9వ తదీతో ముగుస్తుండడంతో ఈ లోగానే ఏదోలా ఒప్పందం కుదుర్చుకోవాలని భారత్ భావిస్తోంది. ప్రత్యేక కార్యదర్శి రాజేష్ అగర్వాల్ నేతృత్వంలోని భారత ప్రతినిధి బృందం వాషింగ్టన్లో మకాం వేసి సంప్రదింపులు కొనసాగిస్తోంది. భారత వ్యవసాయ రంగంలోకి అమెరికా ఉత్పత్తులను విస్తృత స్థాయిలో అనుమతించాలని ట్రంప్ ప్రభుత్వం డిమాండ్ చేస్తోంది. ప్రధానంగా అమెరికాలో జన్యుపరంగా అభివృద్ధి చేసి పండిస్తున్న మొక్కజొన్న, సోయాబీన్, బియ్యం, గోధుమలపై సుంకాలు తగ్గించాలని ట్రంప్ సర్కార్ ఒత్తిడి చేస్తోంది. అమెరికాలో వ్యవసాయ రంగానికి భారీ సబ్సిడీలు అందుతున్నాయి. మన దేశంలో ఒక్కో రైతు ఏడాదికి 282 డాలర్ల సబ్సిడీ మాత్రమే పొందుతుండగా అమెరికాలో 61,000 డాలర్లు పొందుతున్నాడు. తమ వ్యవసాయ, డెయిరీ ఉత్పత్తులను భారత్ అనుమతిస్తే ఇరువురికీ ప్రయోజనం చేకూరుతుందని అమెరికా చెబుతోంది. అయితే ఎక్కువ లబ్ది పొందేది అమెరికాయే.

# విమానం గాల్లో ఉండగా ఊడిన కిటికీ



హైదరాబాద్ నివాస్ న్యూస్ జులై 3

మరో విమాన ప్రమాదం తప్పింది. పుణె నుంచి గోవా వెళ్తున్న విమానం గాల్లో ఉండగా కిటికీ ఫ్రేమ్ ఊడినట్లు విమానయాన సంస్థ స్పైస్ జెట్ తెలిపింది. ఇది ప్రయాణికుల భద్రతపై ఎలాంటి ప్రభావం చూపలేదని చెప్పింది. విమానం పుణెలో దిగిన తర్వాత ప్రామాణిక నిర్వహణ విధానాలకు అనుగుణంగా ఫ్రేమ్ను బిగించినట్లు వెల్లడించింది.

# కొత్త సినిమాలను పైరసీ చేస్తున్న యువకుడు అరెస్ట్



హైదరాబాద్ నివాస్ న్యూస్ జులై 3

భారీ బడ్జెట్‌తో విడుదలైన సినిమాలని మొదటి రోజే పైరసీ చేస్తున్న కిరణ్‌కుమార్ ఏపీకి చెందిన కిరణ్‌కుమార్ ని అరెస్ట్ చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు ఇప్పటి వరకు 65 సినిమాలను పైరసీ చేసినట్లు గుర్తింపు.

# టీటీడీకి నకిలీ నెయ్యి సరఫరా చేసిన వ్యవహారంలో బెయిల్ మంజూరు.



తిరుమల నివాస్ న్యూస్ జులై 3

బోలేబాబా డెయిరీ డైరెక్టర్లకు బెయిల్ మంజూరు చేసిన హైకోర్టు. పోమిల్ జైన్(ఏ3), విపిన్ జైన్(ఏ4)కు హైకోర్టులో బెయిల్ మంజూరు. వైష్ణవి డెయిరీ సీఈవో అపూర్వ వినయ్ వినయ్ కాంత్ చావడా(ఏ5)కు బెయిల్. దర్యాప్తునకు సహకరించాలని పిటిషనర్లకు హైకోర్టు స్పష్టీకరణ.

# మాజీ ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డిని కలిసిన వల్లభనేని వంశీ దంపతులు



విజయవాడ నివాస్ న్యూస్ జులై 3

వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్‌ను తాడేపల్లి నివాసంలో కలిసిన గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ దంపతులు. వల్లభనేని వంశీపై 11 అక్రమ కేసులు పెట్టిన చంద్రబాబు ప్రభుత్వం. 140 రోజులుపాటు అక్రమ నిర్బంధంలో వంశీ. బెయిల్ ఇచ్చినా విడుదలను అడ్డుకునేందుకు ఎత్తుగడ, సుప్రీంకోర్టులో పారని చంద్రబాబు ప్రభుత్వం పాచిక. కష్టకాలంలో అండగా నిలిచినందుకు వైయస్.జగన్‌కు ధన్యవాదాలు తెలియజేసిన వల్లభనేని వంశీ దంపతులు.

# గుంటూరు విజయవాడ నుంచి తెనాలి రైల్వే స్టేషన్ లో పోలీసుల ఆకస్మిక తనిఖీలు



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జులై 3

తెనాలి మీదుగా ప్రయాణించే పలు రైళ్లలో తనిఖీలు చేపట్టిన పోలీసు బృందాలు గుంటూరు మహిళా పిఎస్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, తెనాలి డిఎస్పీ జనార్ధనరావు, జి ఆర్ పి, ఆర్పిఎఫ్ పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో విస్తృత సోదాలు. డాగ్ స్క్వాడ్ తో తనికీలు చేపట్టి అనుమానితులను విచారించిన పోలీసులు. ఓ బ్యాగులో గంజాయి ఆకుతో తయారుచేసిన బాండు చాక్లెట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్న పోలీసులు బ్యాగ్ లో బాండు చాక్లెట్లు తీసుకుంటున్న వ్యక్తులు దొరకలేదన్న పోలీసులు.

# హరీష్ రావు ఇంటికి కేటీఆర్



హైదరాబాద్ నివాస్ న్యూస్ జులై 3

మరికాసేపట్లో ఎం.ఎల్.ఎ హరీష్ రావు ఇంటికి కె.టి.ఆర్ వెళ్లనున్నారు. 15 రోజులు లండన్ లో ఉండి ఈరోజు హైదరాబాద్ కు వచ్చిన కేటీఆర్ రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులపై హరీష్ తో చర్చించనున్నారు. పార్టీలోని పరిస్థితులు, లోకల్ బాడీ ఎలక్షన్లపై కూడా ఇరువురు చర్చించే అవకాశం ఉంది. దీంతో వీరి భేటీపై ఆసక్తి సంతరించుకుంది.

# సాధారణ వైద్య పరీక్షల నిమిత్తం సోమాజిగూడ యశోద ఆసుపత్రికి వెళ్లిన కేసీఆర్



హైదరాబాద్ నివాస్ న్యూస్ జులై 3

కేసీఆర్ పూర్తి ఆరోగ్యంగా ఉన్నారని, రెగ్యులర్ హెల్త్ చెక్ అప్‌లో భాగమేనని తెలిపిన యశోద వైద్యులు.

# అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకానికి (ఏడాదికి రూ.20,000) సంబంధించి 90 శాతం ఈకేవైసీ పూర్తయిందని అధికారులు ప్రకటించారు.




ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 3

భూమి లేని ఓసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ కౌలు రైతులు లబ్ధి పొందాలంటే కౌలు గుర్తింపు కార్డు పొందాలని, ఇ-పంటలో నమోదవ్వాలని సూచించారు. సొంత భూమి కలిగిన డి-పట్టాదారులు, అసైన్డ్, ఇనాం భూములు కలిగిన రైతులకూ ఈ స్కీమ్ వర్తిస్తుందని, వారు రెవెన్యూ అధికారిని సంప్రదించాలని సూచించారు.

# 48 గంటల్లో మధ్యంతర వాణిజ్య ఒప్పందం?

వాషింగ్టన్ : భారత్, అమెరికా మధ్య జరుగుతున్న వాణిజ్య చర్చలు తుది దశకు చేరుకున్నాయి. 48 గంటల్లో 'మధ్యంతర' ఒప్పందం కుదరవచ్చునని సంబంధిత అధికారులు తెలిపారు. వ్యవసాయం, డెయిరీ రంగాలలోకి అమెరికా ఉత్పత్తులను పూర్తి స్థాయిలో అనుమతించే విషయంపై భారత్‌లో ప్రజల నుండి తీవ్ర అభ్యంతరం వ్యక్తమవుతోంది. ప్రతీకార సుంకాల విధింపునకు ఇచ్చిన 90 రోజుల విరామ సమయం ఈ నెల 9వ తదీతో ముగుస్తుండడంతో ఈ లోగానే ఏదోలా ఒప్పందం కుదుర్చుకోవాలని భారత్ భావిస్తోంది. ప్రత్యేక కార్యదర్శి రాజేష్ అగర్వాల్ నేతృత్వంలోని భారత ప్రతినిధి బృందం వాషింగ్టన్‌లో మకాం వేసి సంప్రదింపులు కొనసాగిస్తోంది. భారత వ్యవసాయ రంగంలోకి అమెరికా ఉత్పత్తులను విస్తృత స్థాయిలో అనుమతించాలని ట్రంప్ ప్రభుత్వం డిమాండ్ చేస్తోంది. ప్రధానంగా అమెరికాలో జన్యుపరంగా అభివృద్ధి చేసి పండిస్తున్న మొక్కజొన్న, సోయాబీన్, బియ్యం, గోధుమలపై సుంకాలు తగ్గించాలని ట్రంప్ సర్కార్ ఒత్తిడి చేస్తోంది.

మొదటి పేజీ తరువాయి

# తిరువనంతపురంలో నిస్సహాయంగా F-35B భారత్ వ్యూహాత్మక ఆధిపత్యం, ప్రపంచానికి ఒక పాఠం?

నియంత్రించగలదు. కాబట్టి, భారత్ F-35B నుండి దూరంగా ఉండటమే శ్రేయస్కరం. మరోవైపు, రష్యా మనకు Su-57 ఐదవ తరం యుద్ధ విమానాన్ని సోర్స్ కోడ్‌తో, టెక్నాలజీ షేరింగ్‌తో అందిస్తోంది. అందుకే, మనం Su-57 వైపే వెళ్లడం వ్యూహాత్మకంగా సరైన నిర్ణయం. ప్రస్తుతం యూకే పైలట్ మైక్ తిరువనంతపురంలో నిస్సహాయంగా ఎదురుచూస్తున్నాడు. లాక్‌హీడ్ మార్టిన్ టెక్నీషియన్లు నెమ్మదిగా వస్తున్నారు. 18 రోజులుగా ఆ విమానం అక్కడే నిలిచి ఉ ఒడటం, యుద్ధ సమయంలో ఎంతవరకు విశ్వసనీయమో అనే సందేహాలను రేకెత్తిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు F-35B కొనుగోలుపై పునరాలోచిస్తున్నాయి.

ఈ మొత్తం సంఘటనలో,

మనం నిజంగా సెల్యూట్ చేయాల్సింది మన స్వదేశీ రాడార్ సిస్టమ్‌లకు, మన వాయుసేన సామర్థ్యానికి. F-35B వంటి "అదృశ్య" విమానాన్ని లాక్ చేయగలగడం మామూలు విషయం కాదు. మనం స్నేహపూర్వక దేశం కాబట్టి, అతిథి దేవోభవ సూత్రానికి కట్టుబడి, దానిని సురక్షితంగా ల్యాండ్ చేయించి, జాగ్రత్తగా చూసుకుంటున్నాంఈ సంఘటన భారత్ యొక్క రక్షణ రంగంలో ఒక కొత్త శకానికి నాంది పలికింది. దీనిపై మీ అభిప్రాయాలను కామెంట్లలో తెలియజేయండి.

# అభివృద్ధిలో దూసుకుపోతున్న కావలి నియోజకవర్గం

కావలి ఇంద్రమ్మ కాలనీలో పండగ వాతావరణం
15 సంవత్సరాల నుంచి రోడ్లు లేక ఇబ్బంది పడుతున్న ఇంద్రమ్మ కాలనీవాసులు
మాట ఇచ్చాడుచేసి చూపిచ్చాడు
ఆనందంతో పూల వర్షం కురిపించిన కాలనీవాసులు
కావ్య క్రిష్ణారెడ్డి బ్రాండ్ కావలి అభివృద్ధి





ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జులై 3

కోటి 20 లక్షల వ్యయంతో కావలిలోని కొత్త శివాలయం నుండి ఇందిరమ్మ కాలనీ వరకు నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించిన రాష్ట్ర మంత్రులు పొంగూరు నారాయణ, నిమ్మల రామానాయుడు, కావలి శాసన సభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి..

# ఏఐసీసీ అధ్యక్షుడు కార్గేకి స్వాగతం పలికిన సీఎం రేవంత్ బట్టి





హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 3

హైదరాబాద్ కు వచ్చిన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే కి శంషాబాద్ విమానాశ్రయంలో స్వాగతం పలికిన డిప్యూటీ సీఎం భట్టీ విక్రమార్క, రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్.

# వెంటిలేటర్ పై ఫిష్ వెంకట్.. ఆర్థిక సాయం కోసం వేడుకుంటున్న

హైదరాబాద్ నివాస్ న్యూస్



జులై 3 కుటుంబసభ్యులు హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో వెంటిలేటర్ పై చికిత్స పొందుతున్న ఫిష్ వెంకట్ వెంకట్ కుటుంబం ప్రస్తుతం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉండడంతో.. చికిత్స ఖర్చులు భరించలేక దాతల సహాయం కోరుతున్న కుటుంబసభ్యులు మీడియా ద్వారా "దయచేసి మా ఫ్యామిలీని ఆదుకోండి" అంటూ ప్రజలకు, సినీ ప్రముఖులకు వేడుకుంటున్న ఆయన భార్య, కూతురు గతంలో రూ.2 లక్షల ఆర్థిక సాయం చేసి ఫిష్ వెంకట్‌కు అండగా నిలిచిన పవన్ కళ్యాణ్

# నేటి ధర్నా యధాతథం

అమరావతి బ్యూరో : మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నేడు (జులై 4వ తేది) విజయవాడలో తలపెట్టిన ధర్నా యదావిధిగా కొనసాగుతుందని, సమస్యలు పరిష్కరించకపోతే తలపెట్టిన సమ్మె కూడా ఆగదని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) ప్రకటించింది. ఈ మేరకు ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు గురువారం సాయంత్రం ఒక ప్రకటన విడుదల చేశారు. డిఎంఎం పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు నిర్దిష్టమైన జీతం ప్రకటించకుండా, కేటగిరిలలో జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్దే అంశాన్ని పేర్కొనలేదని తెలిపారు. ఆ విషయాలపై ఎటువంటి ప్రస్తావన కూడా చేయకుండానే సమ్మె విరమించడానికి తాము చేసిన విజ్ఞప్తికి నాయకులు సానుకూలంగా స్పందించారంటూ ప్రకటించడం సబబు కావదని ఆయన పేర్కొన్నారు. ఇదే విషయాన్ని తాము డిఎంఎకు కూడా స్పష్టం చేసినట్లు తెలిపారు. 'నిర్దిష్టమైన జీతం ప్రకటించి, కేటగిరిలలో జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్దే ప్రక్రియ పూర్తి చేసి, న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకున్నప్పుడు మాత్రమే సమ్మె విరమణ గురించి ఆలోచిస్తాం' అని ఆయన పేర్కొన్నారు. సమస్యలు పరిష్కరించని పక్షంలో శుక్రవారం భవిష్యత్తు కార్యాచరణను ప్రకటిస్తామని పేర్కొన్నారు. అంతకు ముందు ఫెడరేషన్ నాయకులు పురపాలక శాఖ మంత్రి పి.నారాయణను విజయవాడలోని సిఆర్‌డిఎ కార్యాలయంలో కలిసి సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వం జీతాలు పెంచడానికి సానుకూలంగా ఉన్నప్పుడు సమ్మెలు చేయడం మంచిది కాదన్నారు.

# ఎల్లుండి రామచందర్ రావు బాధ్యతలు



హైదరాబాద్ నివాస్ న్యూస్ జులై 3

బి జె పి.రాష్ట్ర అధ్యక్షుడిగా రామచంద్రరావు ఎల్లుండి బాధ్యతలు చేపట్టనున్నారు. ఉ.10 గంటలకు బాధ్యతలు స్వీకరణ కార్యక్రమం ఉంటుంది. గన్పార్క్ అమరవీరులస్తూపం వద్ద నివాళి అర్పించిన అనంతరం బాధ్యతలు చేపడుతారు. అనూహ్య పరిణామాల మధ్య బిజెపిహైకమాండ్ ఆదేశాల మేరకే ఆయనను పార్టీ చీఫ్ గా ఏకగ్రీవంగా ఎంపిక చేసింది.

# ఈనెల 10న " తల్లికి వందనం " రెండో విడత నగదు విడుదల





ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జులై 3

ఇప్పటికే లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేసిన అధికారులు మొదటి విడతలో 67.27 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి తొలి విడతలో డబ్బులు రాని వారితో పాటు ఒకటో తరగతి, ఇంటర్ ఫస్టియర్‌లో చేరిన వారికి రెండో విడతలో లబ్ధి.

# తెలంగాణ హైకోర్టులో ఐఏఎస్ శివశంకర్ లోతేటికి ఊరట





హైదరాబాద్ నివాస్ న్యూస్ జులై 3

శివశంకర్ ని ఏపీకి కేటాయించాలని గతంలో డి ఓ పి టికి సి ఎ టి ఆదేశం సి ఏ టితీర్పును సవాల్ చేస్తూ హైకోర్టును ఆశ్రయించిన డి ఓ పి టి డి వో పి టి.పిటిషన్ ను కొట్టేసిన తెలంగాణ హైకోర్టు సి ఎ టి ఉత్తర్వులను 4 వారాల్లో అమలు చేయాలని డి ఓ పి టి.కి హైకోర్టు ఆదేశం.

## జీవాలకు నట్టల నివారణ, వ్యాధి నివారణ టీకాలు

చాగల్లు (తూర్పు గోదావరి) : చాగల్లు మండలం మీనానగరం, మార్కొండపాడు, దారవరం గ్రామాలలో చాగల్లు పశువైద్యశాల, ఆధ్వర్యంలో గొర్రెలు మేకల పెంపకందారులకు నట్టల నివారణ మందులు, చిటుక, నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు డాక్టర్ యు ముకేశ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 1800 గొర్రెలు, 250 మేకలకు ఉచితంగా మందులు వేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవాల రైతు సంఘం నాయకులు నక్కా జయరాజు, పట్టపగలు. శ్రీనివాసరావు పశువైద్యాధికారి డా. యు. ముఖేష్, సహాయకులు లక్ష్మీ ప్రసన్న, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# జూలై 9న తెలంగాణ గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె..!

## లేబర్ కోడ్స్ రద్దు చేయాలి ...!
## కనీస వేతనం అమలు చేయాలి





నూగూరు వెంకటాపురం ఎ నివాస్ న్యూస్ ఎ జూలై 3:

దేశవ్యాప్తంగా కార్మికుల హక్కులను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ అమలును వ్యతిరేకిస్తూ, తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ 2025 జూలై 9న సమ్మెకు పిలుపునిచ్చింది. ఈ సమ్మెలో రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ సిబ్బంది సమగ్రంగా పాల్గొనబోతున్నట్టు యూనియన్ నేతలు ప్రకటించారు.

ఏమైంది అసలు?

దేశవ్యాప్తంగా దశాబ్దాలుగా కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాల స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్‌ను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. వీటి వల్ల కార్మిక సంఘాల ఏర్పాటు, ఉద్యోగ భద్రత, సామూహిక సమ్మె హక్కులు నిర్వీర్యం కావడంతో కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. 2025 మే 20న దేశవ్యాప్తంగా సమ్మెకి పిలుపు ఇచ్చినా, అదే నెల 7న కేంద్రం "ఆపరేషన్ సింధూరం" పేరుతో ఉగ్రస్థావరాలపై దాడులు చేయడం, పహాల్ గ్రామం వద్ద జరిగిన ఉగ్రదాడిలో 26 మంది మరణించడం నేపథ్యంలో సమ్మెను జూలై 9కు వాయిదా వేశారు.

తెలంగాణ పంచాయతీ కార్మికుల డిమాండ్లు:

1. నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలి.
2. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల మధ్య వివక్షను తొలగించాలి.
3. స్థానిక సంస్థలకు కేంద్ర, రాష్ట్ర నిధుల కేటాయింపు పెంచాలి.
4. పంచాయతీ సిబ్బందిని రెండవ పీఆర్‌పీ పరిధిలోకి తీసుకురావాలి.
5. పీఎఫ్, ఈఎస్ఐ చట్టాల అమలు కావాలి.
6. కనీస వేతనం రూ.26,000/- గా అమలు చేయాలి.
7. వేతనాల బకాయిలు వెంటనే చెల్లించాలి – గ్రీన్ ఛానల్ విధానం పాటించాలి.
8. జీవో నంబర్ 51ను సవరించాలి– మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలి.
9. బిల్ కలెక్టర్, కారోబార్, సహాయక కార్యదర్శులుగా ప్రమోషన్ కల్పించాలి.
10. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు, బీమా రూ.10 లక్షలు ఇవ్వాలి.
11. ఆరోగ్య కారణాలతో మరణించిన కార్మికుల కుటుంబాలకు ఉద్యోగం కల్పించాలి.

విధులే కాదు – హక్కుల కోసం ఉద్యమం..!

గ్రామ పంచాయతీ సిబ్బంది కాలానికి తగిన వేతనాలు లేవు. ఉద్యోగ భద్రత లేని పరిస్థితుల్లో పనిచేస్తున్నారని వాపోతూ, "ఇది ఉద్యోగం కాదు – సేవా బాధ్యత. కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సేవలను విస్మరించడమే కాదు – శ్రమను కూడా తక్కువ చేస్తూ, చట్టాలను తుడిచిపెట్టేస్తున్నాయి" అని పంచాయతీ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కార్మికుల గళాన్ని ఎవరూ అణచలేరు!

ఈ సమ్మె నోటీసులను గ్రామ పంచాయతీ కార్యాలయాలకు అధికారికంగా అందజేశారు. పంచాయతీ కార్మికులు తమ హక్కుల కోసం ఐక్యంగా నిలబడతారని, ఈ సమ్మె ద్వారా తమ జీవితాల్లో వెలుగు వచ్చేలా ప్రభుత్వాన్ని గట్టిగా హెచ్చరిస్తామని వారు స్పష్టం చేశారు.

"చట్టాలు మానవతా విలువలకే కాదు – శ్రమకూ కాపలాదారులు కావాలి. కార్మిక హక్కులు తిరస్కరించిన పాలకులు – శ్రమదేవతను తక్కువ చేసుకున్న వారే!"

జూలై 9న సమ్మె – తెలంగాణ వ్యాప్తంగా గ్రామ పంచాయతీ సిబ్బంది ఉద్యమబాటలో..! ప్రభుత్వాలు స్పందించకపోతే – ఇది ప్రారంభమై నూతన కార్మిక పోరాట యుగానికి నాంది అవుతుంది!

# సిగాచి పరిశ్రమకడసారి చూపూ దక్కని ఘోరం





హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 3

మూడు రోజులైనా ఆచూకీ లభించని పది మంది మంటలకు కాలి బూడిదైనట్లు అంచనా. ఏమాత్రం గుర్తుపట్టలేని స్థితిలో మరో 20 మృతదేహాలు డీఎన్ఏ విశ్లేషణలో జాప్యం మార్చురీ వద్ద కుటుంబ సభ్యుల పడిగాపులు. ప్రాణాపాయ స్థితిలో ఆరుగురు వర్షంతో సహాయ చర్యలకు ఆటంకం.. ఘటనపై నిపుణుల కమిటీ.. నెల రోజుల్లో నివేదికకు ఆదేశం సంగారెడ్డి ప్రతినిధి/రామచంద్రాపురం టౌన్/పటాన్‌చెరు రూరల్, జూలై 3 సిగాచి పరిశ్రమ దుర్ఘటనలో ఆత్మీయులను కోల్పోయిన వారికి కడసారి చూపూ దక్కని వేదన వర్ణనాతీతంగా మారింది. గల్లంతైన వారిలో పది మంది ఆచూకీ దొరకని పరిస్థితి నెలకొంది. ప్లాంటులోని డ్రయర్‌కు సమీపంలో పనిచేస్తున్న ఆ పది మంది మంటల ఉధృతితోపాటు రసాయనాల ప్రభావంతో ఎముకలు సైతం బూడిదైపోయి ఉంటారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇక పూర్తిగా కాలిపోయి మాంసపు ముద్దలుగా మారిన మరో 20 మందికిపైగా మృతదేహాల గుర్తింపులోనూ జాప్యం జరుగుతోంది. ప్రమాదం జరిగి మూడు రోజులైనా తమవారి జాడ లేక.. కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరు మున్నీరవుతున్నారు. ఆచూకీ చెప్పాలంటూ బుధవారం పరిశ్రమ వద్ద ఆందోళనకు దిగారు. మృతులు, గల్లంతైన వారి విషయంలో ప్రభుత్వం, కంపెనీ ప్రతినిధులు ఒక్కో లెక్క చెబుతుండటం గందరగోళానికి దారితీస్తోంది.

ప్రత్యేకంగా గాలింపు చేపట్టినా

ప్రమాదంలో ఆచూకీ తెలియకుండా పోయిన వారి కోసం బుధవారం ఘటనా స్థలిలో ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్, అగ్నిమాపక బృందాలు.. శిథిలాల్లో గాలించాయి. అదనపు వాహనాలను, పరికరాలను తెప్పించి సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాలను టిప్పర్లతో ఖాళీ ప్రదేశాలకు తరలించి, మృతదేహాల అవశేషాల కోసం వెతుకుతున్నట్టు తెలిసింది. బుధవారం ఒకరి చెయ్యి బయటపడగా మార్చురీకి తరలించారు. మంగళవారం రాత్రి నుంచీ కురుస్తున్న వర్షంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది.

మరణాలపై తికమక

మంగళవారం ఉదయం మృతుల సంఖ్య 36కు చేరిందని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. అదే రోజు సాయంత్రం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఘటనా స్థలిని పరిశీలించారు. 46 మంది వరకు చనిపోయినట్టు అధికారుల ద్వారా తెలిసిందని చెప్పారు. బుధవారం ఉదయం సిగాచి పరిశ్రమ యాజమాన్యం 40 మంది మృతిచెందారని ప్రకటించింది. రాత్రి సంగారెడ్డి కలెక్టర్ విడుదల చేసిన ప్రకటనలో మృతుల సంఖ్య 38 అని ఉంది. మరోవైపు పోస్టుమార్టం గదికి 45కు పైగా మృతదేహాల నమూనాలు వచ్చినట్టు చర్చ జరుగుతోంది. కాగా, ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారిలో పదిమంది పరిస్థితి విషమంగా ఉందని, అందులోనూ ఆరుగురు వెంటిలేటర్లపై ఉన్నారని సమాచారం. మరో ఆరుగురి శరీరాలు 70శాతానికి పైగా కాలిపోయాయని, వారిని మెరుగైన వైద్యం కోసం కార్పొరేట్ ఆస్పత్రులకు తరలించాలని వారి బంధువులు కోరుతున్నారు.

అధికారుల నిర్లక్ష్యం వేటుకు రంగం సిద్ధం!

సిగాచి పరిశ్రమ నిర్వహణ తీరు, అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వ్యవహారంలో కర్మాగారశాఖ, బాయిలర్స్ విభాగం, అగ్నిమాపక శాఖ, కాలుష్య నియంత్రణ మండలి అధికారుల నిర్లక్ష్యం ఉన్నట్టు ప్రాథమికంగా గుర్తించినట్లు తెలిసింది. బాధ్యులపై వేటు వేయడానికి ఉన్నతాధికారులు రంగం సిద్ధం చేసినట్టు సమాచారం. కాగా, సిగాచి దుర్ఘటనలో మృతిచెందిన తమ రాష్ట్ర కార్మికులు, క్షతగాత్రుల కోసం ఒడిశా అధికారుల బృందం బుధవారం పాశమైలారం చేరుకుంది.

ప్రమాద ఘటనపై నిపుణుల కమిటీ

సిగాచి పరిశ్రమలో జరిగిన భారీ పేలుడు ఘటనపై అధ్యయనం కోసం ప్రభుత్వం నిపుణుల కమిటీ ఏర్పాటు చేసింది. ఈ మేరకు కార్మికశాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్ ఉత్తర్వులు జారీ చేశారు. కమిటీలో భారత రసాయన సాంకేతిక సంస్థ (ఐఐసీటీ)కి చెందిన శాస్త్ర, పారిశ్రామిక పరిశోధన విభాగం (సీఎసఐఆర్) శాస్త్రవేత్తలు డాక్టర్ బి.వెంకటేశ్వరరావు చైర్మన్‌గా, సభ్యులుగా టి.ప్రతాపకుమార్, సూర్యనారాయణ, సంతోష్ గుజే ఉన్నారు. పరిశ్రమలో ప్రమాదానికి కారణాలు, భద్రతా ప్రమాణాలు పాటించారా లేదా? లోపాలు ఏమైనా ఉన్నాయా? యాజమాన్యం నిర్లక్ష్యం ఉందా అన్న అంశాలను పరిశీలించి నెల రోజుల్లో నివేదిక ఇవ్వాలని కమిటీని ప్రభుత్వం ఆదేశించింది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చేపట్టాల్సిన చర్యలపై సిఫార్సులు చేయాలని సూచించింది. మరోవైపు ఈ దుర్ఘటనపై సీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి కమిటీకి చట్టబద్ధత కల్పిస్తూ ప్రభుత్వం బుధవారం జీవో విడుదల చేసింది. ఈ కమిటీ గురు, శుక్రవారాల్లో విచారణ చేపట్టనుందని అధికారులు తెలిపారు. సిగాచి పరిశ్రమలో 40 మందికిపైగా మృతి చెందడం, చాలా మంది గాయపడిన నేపథ్యంలో 30కిపైగా అంబులెన్సులను అధికారులు సిద్ధంగా ఉంచారు. మృతదేహాలను, క్షతగాత్రులను ఆ వాహనాల్లో స్వస్థలాలకు తరలిస్తున్నారు. మూడు రోజులుగా తాము ఇక్కడే ఉంటున్నామని, ఇంత దారుణ ప్రమాదాన్ని మొదటిసారిగా చూశామని అంబులెన్సుల డ్రైవర్లు చెప్పారు.

వైస్ ప్రెసిడెంట్, డీజీఎం మృతదేహాల గుర్తింపు

పేలుడులో దుర్మరణం పాలైన సిగాచి పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ ఇలంగోవన్, డీజీఎం ప్రవీణ్‌కుమార్‌ల మృతదేహాలను డీఎన్ఏ విశ్లేషణ ఆధారంగా బుధవారం గుర్తించారు. ఇలంగోవన్ మృతదేహాన్ని ఆయన సోదరుడు సుందరానికి అప్పగించి, చెన్నైకి తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. ఇక ఏపీలోని వైజాగ్‌కు చెందిన ప్రవీణ్‌కుమార్ రెండేళ్లుగా సిగాచి పరిశ్రమలో డీజీఎంగా పనిచేస్తూ.. కుటుంబంతో కలసి అశోక్‌నగర్‌లో నివాసం ఉంటున్నారు. ప్రమాదం జరిగిన రోజు నుంచీ ఆయన ఆచూకీ లేకపోవడంతో ఆ కుటుంబం విషాదంలో మునిగిపోయింది. డీఎన్ఏ విశ్లేషణలో బుధవారం ప్రవీణ్ మృతదేహాన్ని గుర్తించి, కుటుంబ సభ్యులకు అప్పగించారు.

డీఎన్ఏ నివేదికల కోసం ఎదురుచూస్తూ

కాలిపోయిన మృతదేహాల డీఎన్ఏ విశ్లేషణ నివేదికల కోసం వారి కుటుంబ సభ్యులు, ఆప్తులు కన్నీళ్లతో ఎదురుచూస్తున్నారు. డీఎన్ఏ శాంపిళ్లు సరిపోలిన వారి కుటుంబాలకు మృతదేహాలను అప్పగిస్తున్నారు. బాధిత కుటుంబాలకు రూ.లక్ష చొప్పున తక్షణ నగదు సాయం అందజేసి, మృతదేహాలను స్వస్థలాలకు చేర్చేందుకు అంబులెన్స్‌లను ఏర్పాటు చేస్తున్నారు. పొరుగు రాష్ట్రాలకు వెళ్లలేక ఇక్కడే అంత్యక్రియలు చేపడతామన్న వారికి జీహెచ్ఎంసీ ఆయా స్మశాన వాటికల్లో ఏర్పాట్లు చేస్తోంది. అయితే డీఎన్ఏ విశ్లేషణ నివేదికలు అందడంలో జాప్యంతో మృతుల కుటుంబ సభ్యుల వేదనకు అంతే లేకుండా పోయింది.

ఒక్కగానొక్క కొడుకు కనిపించడం లేదంటూ

తమ ఒక్కగానొక్క కొడుకు ఫ్యాక్టరీలో పనికోసం వచ్చి ఆచూకీ లేకుండా పోయాడంటూ శివజీ అనే కార్మికుడి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూడు రోజులుగా ఫ్యాక్టరీ వద్ద, ప్రైవేట్ ఆస్పత్రుల్లో, ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీలో చూస్తూనే ఉన్నామని, ఎక్కడా జాడ లేదని చెబుతున్నారు. శిథిలాలు తొలగిస్తే కడసారి తమ కొడుకును చూసుకుంటామంటూ కన్నీటి పర్యంతమవుతున్నారు. శివజీకి భార్య, ముగ్గురు చిన్నపిల్లలు ఉన్నారు.

నా పిల్లలకు ఏం చెప్పాలి?

'అమ్మా నాన్నెప్పుడు వస్తాడు, డ్యూటీ నుంచి ఇంకా రాలేదంటి అని పిల్లలు అడుగుతుంటే ఏం సమాధానం చెప్పాలో తెలియడం లేదు.." అని ప్రమాదంలో ఆచూకీ తెలియకుండా పోయిన కార్మికుడు ప్రశాంత్ మహాపాత్ర భార్య సోనాలి ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని ఆస్పత్రుల్లో చూశామని, డీఎన్ఏ పరీక్షల కోసం నమూనాలు ఇచ్చామని చెప్పారు. పొట్టచేత పట్టుకుని ఒడిశా నుంచి వలస వచ్చామని, నా భర్త లేకుండా పిల్లలతో భవిష్యత్తును ఊహించుకుంటేనే భయం వేస్తోందంటూ ఆమె కన్నీరుమున్నీరు అవుతున్నారు.

స్టోర్‌లో ఉండడంతోనే బతికిపోయాం యశ్వంత్‌కుమార్, ఏపీ

రియాక్టర్లు ఉన్న ఫ్యాక్టరీలోనే స్టోర్ విభాగం ఉందని, అక్కడి నుంచి కంపెనీలోకి వెళ్లేముందే అగ్నిప్రమాదం జరిగిందని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఏపీకి చెందిన యశ్వంత్‌కుమార్ తెలిపారు. స్వల్ప వ్యవధిలోనే బిల్డింగ్‌లోని మొదటి అంతస్తు ప్రహరీ నుంచి కింది దూకామని చెప్పారు. తాము స్టోర్ విభాగంలో ఉండడం, సకాలంలో ఆస్పత్రికి తీసుకురావడం వల్లే బతికి బయటపడ్డామని పేర్కొన్నారు. గత పదేళ్లుగా సంస్థలో పనిచేస్తున్నానని, ఎప్పుడూ ఎలాంటి ప్రమాదం జరుగలేదని మరో క్షతగాత్రుడు సంజయ్ కుమార్ తెలిపారు. ఆ రోజు పెద్ద శబ్దం వచ్చిందని, మంటలు రావడంతో అందరం అరుచుకుంటూ పరుగు పెట్టామని వివరించారు.

# ములుగు జిల్లాకు రాజ్యాంగం వర్తిస్తుందా..? లేదా

## శీతక్క రాజ్యమే ఏలుతుందా ...?
## సామాన్యులపై బ్రహ్మాస్త్రాలు ప్రయోగిస్తున్న సీతక్క అనుచరులు..!
## "ఇందిరమ్మ ఇల్లు అడిగాడని..! ఓ యువకుడి బలిపశువు..?"
## సీతక్క అనుచరుల బెదిరింపులతో ములుగులో అమాయకుడి ఆత్మహత్య..!

నివాస్ న్యూస్ ములుగు జిల్లా ప్రతినిధి జులై 3:

పేదలకు ఇళ్లు లేకుండా..! ప్రశ్నించాక ప్రాణాలు పోతున్న ములుగు జిల్లా..!? ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామానికి చెందిన చుక్క రమేష్ (23) అనే యువకుడు, ప్రభుత్వ పథకాల దుర్వినియోగాన్ని ప్రశ్నించినందుకు కాంగ్రెస్ నాయకుల బెదిరింపులకు గురై, చివరకు ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన జిల్లాలో తీవ్ర దుమారం రేపుతోంది. రమేష్ చేసిన పాపం ఏమిటంటే.. నిజం అడిగాడు! రెండు నెలలుగా వాట్సాప్ గ్రూపుల్లో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో జరుగుతున్న అవకతవకలను ప్రశ్నిస్తూ కామెంట్లు చేశాడు. "అర్హులు ఇంటిల్లు లేక బతుకుతున్నప్పుడు, కాంగ్రెస్ అనుచరులకు ఇళ్లు ఎలా వస్తున్నాయి?" అనే ప్రశ్నే ఆయన ప్రాణం తీసినదిగా బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ నాయకులు తప్పుడు కేసులు, పోలీసు బెదిరింపులు, భౌతికంగా మానసికంగా వేధింపులు చేసి మనోవేదనకు గురిచేశారని, రమేష్ కుటుంబ సభ్యులు, బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. "ఇది తక్షణమే విచారణకు లొంగాలి" – బీజేపీ జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం భారతీయ జనతా పార్టీ ములుగు జిల్లా కార్యాలయంలో సమావేశంలో మాట్లాడుతూ బలరాం అన్నారు: "సామాన్య యువకుడి జీవితం పోయింది – దీనికి బాధ్యులు మంత్రి సీతక్క అండతో వ్యవహరిస్తున్న కాంగ్రెస్ నాయకులే. పథకాలపై ప్రశ్నించారనే కారణంతో ఓ అనాథ యువకుడిని ఈ పరిస్థితికి నెట్టినందుకు – ఇది హత్యకు సాటి సంఘటన." జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులే 'నేనే మంత్రిని – నేనే శాసనాన్ని' అనే తీరిగానే ప్రవర్తిస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. పథకాలు ప్రజల కోసం అనీ, కానీ కాంగ్రెస్ కార్యకర్తల కోసం మాత్రమే వాడకమవుతున్నాయని, బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. గత రెండు రోజుల్లో ఒక పత్రికా ప్రతినిధిపై దాడికి పాల్పడిన ఘనత కూడా కాంగ్రెస్ అనుచరులదే అని సమావేశంలో పేర్కొన్నారు.

"పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం!" – బీజేపీ నేతల తీవ్ర విమర్శ

"తల్లిదండ్రులేని ఒక అనాథ యువకుడిపై ఇలాంటివి చేస్తారా..?




రమేష్ తప్పేమీ చేయలేదు... ఒక బాధితుడిగా నిలబడినా,
వ్యవస్థ దాడికి దిగడమే కాదు – బాధ్యతను చల్లగొట్టడం ప్రభుత్వ నీచత."

బీజేపీ డిమాండ్లు:

రమేష్ ఆత్మహత్యపై ప్రత్యేక విచారణ కమిటీ వేయాలి బాధ్యులైన కాంగ్రెస్ నాయకులపై వెంటనే కేసులు నమోదు చేయాలి రమేష్ కుటుంబానికి ?25 లక్షల ఎక్స్ గ్రేషియా అందించాలి ఇందిరమ్మ ఇళ్లపై జిల్లాలో జరుగుతున్న అవకతవకలపై జననిరీక్షణ సంఘం ఏర్పరచాలి ములుగు జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి నివేదిక సమర్పించాలి "ఇది ప్రజల ప్రభుత్వం కాదు – కక్షల పాలన!" బీజేపీ నేతలు సంచలనంగా అభిప్రాయపడ్డారు: "ఈ ఘటన ద్వారా ములుగు ప్రజలకు స్పష్టమవుతుంది – ఇది ప్రజల ప్రభుత్వమా? లేక నేతల పథకాలను ప్రశ్నిస్తే ప్రాణాల మీదే దాడులు జరిగే ప్రభుత్వమా?"

ధర్నా హెచ్చరిక:

"ఈ ఘటనపై ప్రభుత్వం స్పందించకపోతే, బీజేపీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పెద్దస్థాయిలో ధర్నాలు, ప్రదర్శనలు, రస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు."

ఈ సమావేశంలో పాల్గొన్న వారు: శీలమంతుల రవీంద్రాచారి (బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి) కొత్త సురేందర్ (ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి) జినుకల కృష్ణకర్ (జిల్లా ఉపాధ్యక్షుడు)దొంతిరెడ్డి రవిరెడ్డి, రాయంచు నాగరాజు, రాంగోజు సునీల ఇమ్మడి రాకేష్ యాదవ్, బజారు శ్యామ్ ప్రసాద్ తదితరులు

"ఇదేనా అభివృద్ధి..? ఇదేనా ప్రజల పాలన..?

ఓ యువకుడు ప్రశ్న అడిగాడన్న మాత్రాన– ప్రాణం పోవడం – నేటి రాజ్యాంగానికి గుణపాఠమవుతోంది!"

ఇలాంటి దుర్మార్గాలను ప్రశ్నించేందుకు ప్రతి పౌరుడి గళం అవసరం


బాధితులకు న్యాయం జరిగే వరకూ, పోరాటం కొనసాగుతుందని బీజేపీ స్పష్టం చేసింది ఇది కేవలం సంఘటన కాదు – ప్రజాస్వామ్యానికి పరీక్ష!

# బంకులపై పర్యవేక్షణ కరువు


రాజమహేంద్రవరం ప్రతినిధి జిల్లాలలోని పెట్రోల్ బంకులపై అధికారుల పర్యవేక్షణ కొరవడింది. దీంతో యథేచ్ఛగా రీడింగ్ మీటర్‌ను ట్యాంపరింగ్ చేస్తూ కొన్ని బంకుల యాజమాన్యాలు వాహనదారులను దోచుకుంటున్నాయి. ఎన్నో దఫాలు పెట్రోల్ బంకుల్లో జరుగుతున్న అక్రమాలపై అధికారులకు ఫిర్యాదులు వెళ్లినా నామమాత్రంగా చర్యలు తీసుకోవడంతో నిర్వాహకులు విచ్చలవిడిగా పెట్రో దోపిడీ చేస్తున్నారని వాహనదారులు ఆరోపిస్తున్నారు. జిల్లాలో వందకు పైగానే పెట్రోల్ బంక్‌లు ఉన్నాయి. జిల్లా కేంద్రంలో 15కుపైగా పెట్రోల్ బంక్‌లు ఉండగా గ్రామీణ ప్రాంతాల్లో, మండల కేంద్రాల్లో మిగతా పెట్రోల్ బంక్‌లున్నాయి. రోజుకు పెట్రోల్ 1.30 లక్షల లీటర్లు, డిజిల్ 1 లక్ష లీటర్లు విక్రయిస్తున్నారు. వీటిని పౌరసరఫరాల శాఖ, తూనికలు, కొలతలశాఖ, రెవెన్యూ విభాగాలు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలి. తహశీల్దార్‌లు, ఆర్‌డిఒలు తరచూ తనిఖీలు చేయాల్సి ఉంది. అయితే ఇతర కార్యకలాపాల్లో నిమగమవుతూ తమకు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు లేకపోలేదు. పౌర సరఫరాల శాఖ అధికారులు కనీస సౌకర్యాలు, కల్తీ వంటి వాటిపై నిఘా ఉసే లేదు. దీంతో నిబంధనలు నీటిమీద రాతలుగా మారుతున్నాయి.డిజిటల్ మీటర్‌లలోనూ అక్రమాలు ప్రతి బంక్‌లో డిజిటల్ మీటర్లలోనూ అవకతవకలు ఉన్నట్లు కొనుగోలుదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పెట్రోల్, డీజిల్ పోయించుకునేందుకు బంక్ వద్దకు వెళ్లినప్పుడు నిర్ణీత రుసుం 10 పైసలు మొదలుకొని 50 పైసల వరకు తక్కువకు మీటరు నిలిపివేస్తున్నారు.

# బ్యాంకు సర్వీస్ చార్జీల పేరుతో దోపిడీ..!

## సామాన్యులపై కేంద్ర ప్రభుత్వం దాసుకున్న సొమ్ముపై భారమేనా..? చుంచు కుమార్ ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు






నివాస్ న్యూస్ హైదరాబాద్ ప్రతినిధి జూలై 3:

"పేదలపై చార్జీల కత్తులు – ప్రజల నమ్మకాన్ని మోసం చేస్తున్న జాతీయ బ్యాంకులు!"

"సేవ పేరుతో చోరీ – లూటీకి బ్రాండ్ పేరుగా మారిన జాతీయ బ్యాంకులు!"

ప్రధానాంశాలు:

జాతీయ బ్యాంకుల దోపిడీపై ప్రజా ధర్మం గళమెత్తింది

ఏటీఎం, స్టేట్‌మెంట్, యాప్ వినియోగంపై అనూహ్య ఛార్జీలు

వినియోగదారుడి ఆమోదం లేకుండానే ఖాతాల్లో నుంచి రాబందుల్లా వసూళ్లు

పేదలపై చార్జీల భారం – పెద్దలకు మాఫీలు, తిప్పలు లేవు

కేంద్రం నిర్వాకంపై దేశవ్యాప్తంగా తిరుగుబాటు అవశ్యమనే హెచ్చరిక

చుంచు కుమార్ వ్యాఖ్యానిస్తూ:

"ఇది సేవ కాదు – సవాళ్ల మోసం!"

"పేదలు సేవ కోరితే ఛార్జీలు వసూలు చేస్తారా..? సేవలే శిక్షగా మారిపోయాయా?"

ఏటీఎం స్లిప్, స్టేట్‌మెంట్, యాప్ వినియోగం, బ్యాలెన్స్ తక్కువగా ఉంటే జరిమానా ు

ఇవి అన్నీ ఒక నిరుపేద ఖాతాదారుడి జేబును తరచి రక్తం పీల్చే నయా పద్ధతులుగా తయారయ్యాయి.

బ్యాంక్ సర్వీస్ చార్జీల పేరిట పేదలపై ప్రత్యక్ష దాడి!

"పేద రైతు దాచుకున్న ?100 లో బ్యాంకు ?5 కట్ చేస్తే,

అది సేవ కాదు – దోపిడీ!

అది పాలన కాదు – పరాన్న పాపం!"

ఒకవైపు పేద ప్రజల పైసలపై తిప్పలు, మరొకవైపు మాల్యా, నీరవ్ మోడీ, ఆదానీ, అంబానీలకు కోట్లు మాఫీ!

ఇది ద్వంద్వ ధర్మం కాదు అంటే మరేంటి? అని చుంచు కుమార్ ప్రశ్నిస్తున్నారు.

ప్రజా ధర్మం పార్టీ డిమాండ్లు స్పష్టంగా ఇవే:

బ్యాంక్ సేవలపై అన్ని ఛార్జీలను తక్షణమే రద్దు చేయాలి

ఇప్పటివరకు వసూలు చేసిన ఛార్జీలు తిరిగి ఖాతాల్లో జమ చేయాలి

వినియోగదారుల హక్కులను పరిరక్షించేందుకు ప్రత్యేక చట్టం అవసరం

ఈ దోపిడీకి పాల్పడిన బ్యాంకులపై విచారణ జరిపి శిక్షించాలి

కేంద్రానికి గట్టి హెచ్చరిక:

"బ్యాంకులు సేవల కోసం, వసూళ్ల కోసం కాదు.
పేదలపై ఇంకా ఈ దోపిడీ కొనసాగితే
దేశవ్యాప్తంగా ప్రజా తిరుగుబాటు తప్పదు!"

ప్రజలకు పిలుపు:

ప్రతి రూపాయి విలువైనదే.
మీ ఖాతాలో మీ డబ్బుపై మీకు హక్కు ఉంది.
సేవలు అడిగినందుకు శిక్షలూ, ఛార్జీలూ కాదు!
ఈ దోపిడీకి ఇక తుది గీత వేయాల్సిన సమయం వచ్చేసింది!

"జాతీయ బ్యాంకులు దేవాలయాలు కావు...
పేదల నమ్మకం నిలబెట్టుకోవాలంటే – దోపిడీని విడిచిపెట్టాలి!"
"ప్రజలే దేవుళ్లు – వారి డబ్బులే వారికీ దేవాలయం!"
ప్రజా ధర్మం పార్టీ పక్కనే ఉంటుంది మీ హక్కులకు పోరాడుతుంది!"

# బంగారు బాల్యంతో అనుష్కకు అక్షర జ్ఞానం



నివాస్ న్యూస్ ప్రతినిధి


యర్రగొండపాలెం : బాల కార్మికురాలుగా ఉన్న అనుష్కకు 'బంగారు బాల్యం' కార్యక్రమంలో భాగంగా సచివాలయం–2 మహిళా పోలీస్ రాధాదేవి, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు మందా మరియబాబు మానవీయ దృక్పథంతో ముందుకు వచ్చి అక్షర జ్ఞానం కల్పించారు. వారిద్దరు చేసిన కృషి ఫలించింది. బాలిక ప్రభుత్వ పాఠశాలలో చేరింది. యర్రగొండపాలెం పంచాయతీ పరిధిలోని ఎన్టీఆర్ కాలనీలో నివాసం ఉంటున్న రాగి యల్లయ్య, పుల్లమ్మ దంపతుల కుమార్తె రాగి అనుష్క.. వారిది పేద కుటుంబ కావడంతో అనుష్క తల్లిదండ్రులు ఆ బాలికను చదివించకుండా వారితో పాటు కూలి పనులను తీసుకెళుతున్నారు. దీంతో అనుష్క బాల కార్మికురాలిగా మారింది. విషయం తెలుసుకున్న సచివాలయం–2 మహిళా పోలీస్ రాధాదేవి, ఎస్సీ, ఎస్టీ విజ్లిఎన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు మందా మరియబాబు గురువారం స్పందించారు. అనుష్క తల్లిదండ్రులతో సమావేశమై విద్య విలువను వివరించారు. చదువే మార్గం, చదువే మార్పు అన్న భావనతో బాలిక భవిష్యత్తుపై విశ్వాసం నింపేలా కౌన్సిలింగ్ ఇచ్చారు. ఆర్థిక పరిస్థితులు ఎంతకష్టమైనా చదువుతోనే దాని నుంచి బయటపడవచ్చని కుటుంబానికి వివరించి స్ఫూర్తినిచ్చారు. ఇలా వారు ప్రోత్సాహించిన నేపథ్యంలో తల్లిదండ్రులు తమ కుమార్తెను చదివించేందుకు ముందుకు వచ్చారు. దీంతో ఎంఈవోలు ఆంజనేయులు, మల్లు నాయక్‌ల సూచనలు, సలహాలతో అనుష్కను యర్రగొండపాలెం పట్టణంలోని చెంచుపాముల కాలనీలో గల ఎస్టీ పాఠశాలలో మూడో తరగతిలో చేర్పించారు. ఈ చిన్న ప్రయత్నం అనుష్క జీవితాన్ని మలుపు తిప్పింది. ఆమె ఇప్పుడు పాఠశాలలో అక్షర జ్ఞానం కోసం కలలు కంటోంది. ఈ చిన్నారి భవిష్యత్తు మారిపోయేలా చేసిన మహిళా పోలీస్ రాధాదేవి, మందా మరియబాబు మానవీయతకు నిలువెత్తు ఉదాహరణగా నిలిచారు. ఈ ఘటన బంగారు బాల్యం లక్ష్యాలకు అనుగుణంగా మాత్రమే కాకుండా సామాజిక బాధ్యతను నెరవేర్చేలా ఉందని స్థానికులు అభినందించారు. ఇదే చైతన్యం మరెన్నో కుటుంబాల్లో చిగురించాలని పలువురు అభిప్రాయపడ్డారు.

# అలా చూడటం చాలా తప్పంటున్న సంయుక్త మీనన్!



గ్లామర్ షో అంటే.. చిట్టి పొట్టి దుస్తులను ధరించడమే అని నమ్మేవారు ఎందరో ఉన్నారు. కానీ గ్లామర్ ను డ్రెస్ తో కనెక్ట్ చేసి చూడటం చాలా తప్పంటోంది సంయుక్త మీనన్. మలయాళంకు చెందిన ఈ ముద్దుగుమ్మ.. 2016 లో 'పాప్ కార్న్' అనే మూవీతో సినీ కెరీర్ ను ప్రారంభించింది. ఆ తర్వాత మలయాళంలో వరుస సినిమాలు చేస్తూ తక్కువ సమయంలోనే మంచి గుర్తింపు సంపాదించుకున్న ఈ బ్యూటీ.. 'భీమ్లా నాయక్'తో టాలీవుడ్ లోకి అడుగు పెట్టింది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ రానా దగ్గుబాటి ప్రధాన పాత్రల్లో సాగర్ కె.చంద్ర ఈ చిత్రాన్ని తెరకెక్కించాడు. ఇందులో రానా భార్య పాత్రను పోషించిన సంయుక్త.. తనదైన నటనతో మంచి మార్కులు వేయించుకుంది. ఇక త్వరలోనే ఈ అమ్మడు 'బింబిసార'తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధం అవుతోంది. ఇందులో నందమూరి కళ్యాణ్ రామ్ హీరోగా నటిస్తే.. మల్లిడి వశిష్ట దర్శకత్వం వహించాడు. ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్పై హరికృష్ణ నిర్మించిన ఈ సినిమాలో కేథరిన్ థ్రెసా సంయుక్త మీనన్ హీరోయిన్లుగా నటించారు. మగధ రాజ్యాధిపతి అయిన బింబిసారుడు జీవితం ఆధారంగా ఈ మూవీని రూపొందించారు. ఇందులో కళ్యాణ్ రామ్ ద్విపాత్రాభినయం చేశాడు. భారీ అంచనాలు ఉన్న ఈ చిత్రం ఆగస్టు 5న అట్టహాసంగా విడుదల కాబోతోంది. రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటంతో.. ఓవైపు వరుస అప్డేట్స్ మరోవైపు ప్రచార కార్యక్రమాలతో మేకర్స్ సినిమాపై మంచి బజ్ ను క్రియేట్ చేస్తున్నారు. ఇందులో భాగంగానే సంయుక్త మీనన్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొంది. ఈ సందర్భంగా ఆమె వృత్తిపరమైన విషయాలే కాకుండా వ్యక్తిగత విషయాలను సైతం షేర్ చేసుకుంది. నటిని అవుతానని అనుకోలేదని అనుకోకుండా అవకాశం రావడంతో సినిమాలు చేశానని చెప్పుకొచ్చిన సంయుక్త.. మలయాళంలో తాను చేసిన సినిమాలు మంచి గుర్తింపును తీసుకొచ్చాయని తెలిపింది. అలాగే తెలుగులో తొలి అవకాశం 'బింబిసార'లోనే వచ్చినా.. 'భీమ్లా నాయక్' మొదట విడుదలైందని వివరించింది. ప్రస్తుతం సాయి ధరమ్ తేజ్ తో ఓ సినిమా ధనుష్ తో 'సార్' మలయాళంలో ఓ పెద్ద సినిమా చేస్తున్నట్లు ఆమె తెలిపింది.

# ఐటం పాటల్లో శ్రీలీల.. కిసిక్ బ్యూటీ కండీషన్ అప్లై!



కిసిక్ పాటతో శ్రీలీల పాన్ ఇండియాలో ఎంత ఫేమస్ అయిందో చెప్పాల్సిన పనిలేదు. ఒక్క పాట అమ్మడిని రాత్రికి రాత్రే ఫేమస్ చేసింది. కిసిక్ పాటతో శ్రీలీల పాన్ ఇండియాలో ఎంత ఫేమస్ అయిందో చెప్పాల్సిన పనిలేదు. ఒక్క పాట అమ్మడిని రాత్రికి రాత్రే ఫేమస్ చేసింది. ఎంతో మంది భామలున్నా ఆ ఛాన్స్ సుకుమార్ కేవలం శ్రీలకు మాత్రమే ఇచ్చాడు. అమ్మడు కూడా ఆ నమ్మకాన్ని అంతే నిలబెట్టుకుంది. మాస్ అప్పిరియన్స్ తో కుర్రాకారు హృదయాలు దోచేసింది. కిసిక్ లాంటి పాటలు చేయాలంటే? అది శ్రీలీలతో మాత్రమే సాధ్యమవుతుందని ఒక్క పాటతోనే పాన్ ఇండియాకి చాటి చెప్పింది. పుష్ప–2 తో అంతటి సంచలనాన్ని నమోదు చేసింది. అయితే ఆ పాట తర్వాత చాలా మంది తనని ఐటం పాటల్లో నటించమని అడిగారుట. అడిగినంత పారితోషికం చెల్లించడానికి రెడీగా ఉన్నారంది శ్రీలీల. తాను ఎస్ చెప్పాలే గానీ కోట్ల రూపాయలు తన అకౌంట్ లో జమ అవుతాయని తెలిపింది. కానీ వచ్చిన చాలా అవకాశాలు ఇష్టం లేక వదులుకున్నానంది. కేవలం కొన్ని సినిమాల్లో మాత్రమే అలాంటి పాటల్లో నర్తిస్తానని...డబ్బులిస్తారని ఏ సినిమా పడితే ఆ సినిమాలో అలాంటి పాటల్లో నటించనని తెగేసి చెప్పిందిట. ఐటం పాటల్లో నటించిన తనకంటూ కొన్ని కండీషన్లు ఉన్నాయని...

వాటికి లోబడే పని చేస్తాననని తెలిపింది. జాతీయ స్థాయి చిత్రాల్లో నటించాలనే ఆశను వ్యక్తం చేసింది. అలాంటి సినిమా అవకాశాలు వస్తే వదులుకోనని తెలిపింది. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా తెలుగు అమ్మాయిగా తనని గుర్తిస్తున్నారంది. ఇతర భాషల్లో అవకాశాలు వచ్చినంత మాత్రాన తెలుగు సినిమాలకు దూరమవుతానని అనుకోవద్దు. తన మొదటి ప్రాధాన్యత తెలుగు సినిమాలకేనని తెలిపింది. తెలుగులో పాటు ఇతర భాషల అవకాశాల్ని బ్యాలెన్స్ చేస్తూ కెరీర్ లో ముందు కెళ్తానని స్పష్టం చేసింది.

## 'ఛావా' కారణంగా నాగ్‌పూర్ అల్లర్లు.. టెన్షన్‌లో నటి!

ఇప్పుడు స్వరా 'ఎక్స్'లో పోస్ట్ చేసిన రెండు ట్వీట్లు దుమారం రేపుతున్నాయి. చాలా కాలంగా పరిశ్రమకు దూరంగా ఉన్న బాలీవుడ్ నటి స్వర భాస్కర్ ఇండస్ట్రీలో పలు అంశాలపై నిరంతరం సోషల్ మీడియాల్లో తన అభిప్రాయం చెబుతున్నారు. వీటిలో కొన్ని వివాదాల్ని కూడా మోసుకొస్తున్నాయి. ఇప్పుడు స్వరా 'ఎక్స్'లో పోస్ట్ చేసిన రెండు ట్వీట్లు దుమారం రేపుతున్నాయి. వీటిలో నాగ్‌పూర్ అల్లర్లకు 'ఛావా' సినిమానే కారణం అని ఒక ట్వీట్ లో పేర్కొనగా, మరొక ట్వీట్‌లో నటుడు కునాల్ కమ్రాను ప్రశంసిస్తూ, ఏక్‌నాథ్ షిండే కి వ్యతిరేకంగా ట్వీట్ చేయడం హాట్ టాపిగ్గా మారింది. స్వరా పోస్ట్‌లలో ఒకదానిలో "ఛావా చిత్రం రెచ్చగొట్టేది. విక్కీ కౌశల్ – నిర్మాతలు నాగ్‌పూర్ అల్లర్లకు బాధ్యులు. ఈ చిత్రాన్ని భారతదేశం అంతటా నిషేధించాలి" అని రాశారు. అదే సమయంలో రెండవ ట్వీట్‌లో "కునాల్ కమ్రా కామెడీ షో ఒక కళ" అని రాశారు. షిండే మద్దతుదారులే ఈ విధ్వంసానికి బాధ్యులు! అని కూడా ట్వీట్ లో రాసారు. ఈ రెండు ట్వీట్లు ఇంటర్నెట్‌లో వేగంగా వైరల్ అవుతున్నాయి. ఇవి ప్రజల దృష్టిని విశేషంగా ఆకర్షిస్తున్నాయి. అయితే నెటిజనుల నుంచి ఊహించని విమర్శలు ఎదురవ్వడంతో స్వరా తాజాగా దీనిపై స్పందించారు. ఈ ట్వీట్‌లను తాను చేయలేదని, ఇవన్నీ నకిలీ ట్వీట్లు అని పేర్కొన్నారు. దయచేసి వాస్తవాలను తెలుసుకోండి అని కూడా స్వరా అభ్యర్థించారు ఫేక్ పోస్ట్‌లకు సంబంధించిన కొన్ని స్క్రీన్‌షాట్‌లను స్వరా షేర్ చేసారు. మూర?పు రైటిస్టులు మళ్ళీ వారు చేయగలిగినది చేయడం ప్రారంభించారు

నివాస్ న్యూస్ సినిమా

# మాళవిక అందం పాల మీగడ సొగసు!



నటి కం మోడల్ మాళవిక శర్మ టాలీవుడ్ లో పెద్ద కెరీర్ ని ఆశిస్తున్న సంగతి తెలిసిందే. కానీ కాంపిటీషన్ లో రయ్ మని దూసుకెళ్లడానికి చాలా సమయం పడుతుందని అర్థం చేసుకుంది. ఈ బ్యూటీ ప్రస్తుతం న్యాయశాస్త్రంలో పట్టా పొంది లాయర్ గా ప్రాక్టీస్ చేస్తున్న సంగతి తెలిసిందే. మరోవైపు నటనను వాణిజ్య ప్రకటనల రంగాన్ని విడిచిపెట్టడం లేదు.సోషల్ మీడియాల్లోనూ చాలా యాక్టివ్ గా ఉండే మాళవిక శర్మ తరచూ తన ఫోటోషూట్లను అభిమానులకు షేర్ చేస్తోంది.